సమావేశము – I
వాల్యూం – I
నెం. 2

వెల : రూ. 27–00
14 డిశంబర్, 2023
గురువారం.

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

విషయ సూచిక

			పేజి. నెం.
1.	ప్రమాణం లేదా ప్రతిజ్ఞా స్వీకారం ప్రమాణ స్వీకారం చేయని సభ్యుల ప్రమాణం లేదా ప్రతిజ్ఞా స్వీకారం	...	01
2.	సభాపతి ఎన్నిక	...	02
3.	సభాపతి ఎన్నికపై సభ్యుల ప్రసంగాలు	...	03

***

తెలంగాణ శాసన సభ

ప్రధాన అధికారులు

తాత్కాలిక సభాపతి	:	శ్రీ అక్బరుద్దీన్ ఓవైసీ
కార్యదర్శి	:	డా. వి. నరసింహా చార్యులు
సంయుక్త కార్యదర్శులు	:	శ్రీ ఎస్. దుర్గాప్రసాద్
		శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి
ఉప కార్యదర్శులు	:	శ్రీమతి వి.ఎన్. ప్రసన్న కుమారి
		శ్రీ ఇ. సంజీవరావు
సహాయ కార్యదర్శులు	:	శ్రీమతి బి. ప్రమీల
		శ్రీమతి ఎస్. నాగమణి
		శ్రీ డి. శ్రీనివాసులు
		శ్రీ ఎమ్. రఘుమారెడ్డి
		శ్రీ ఎ. సుధాకర్
		శ్రీ పి. శ్రీనివాస్
		శ్రీమతి ఎ. పద్మాసిని
		శ్రీమతి ఎస్.వి.వి. సత్యశ్రీ
		శ్రీ ఎన్. సుజిత్ కుమార్
		శ్రీ కె. భాస్కర శ్రీనివాస్
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ జి. రాజేశ్వర రెడ్డి

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

(3వ శాసన సభ)

(మొదటి సమావేశము – రెండవ రోజు)

గురువారం, డిశంబర్ 14, 2023

(సభ ఉదయం 10.30 గంటలకు ప్రారంభమైనది)

(గౌరవ తాత్కాలిక సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

MR.SPEAKER PRO-TEM :- Those Members who have not taken oath on 9th December, 2023 may take the oath or affirmation now. The Secretary will read the names of such Members.

SECRETARY, LEGISLATURE :

ఎన్నికైన సభ్యుని ప్రమాణం లేక ప్రతిజ్ఞా స్వీకారము

T- *Telugu, E-English,* ***U****-Urdu*

Sl.No.	Name of the Member Constituency		Language in which the Oath was taken
(1)	(2)		(3)
01.	Sri Komati Reddy Venkat Reddy	Nalgonda	T
02.	Sri Uttam Kumar Reddy Nalamada	Huzurnagar	T
03.	Sri Chandrashekar Rao Kalvakuntla	Gajwel	ABSENT
04.	Sri Maheshwar Reddy Alleti	Nirmal	ABSENT
05.	Sri Laxma Reddy Bathula	Miryalaguda	ABSENT
06.	Sri Suryanarayana Dhanpal	Nizamabad (Urban)	ABSENT
07.	Sri Srihari Kadiyam	Ghanpur (Station) (SC)	T
08.	Sri Taraka Rama Rao Kalvakuntla	Sircilla	T
09.	Sri Venkata Ramana Reddy Katipally	Kamareddy	ABSENT
10.	Sri Kaushik Reddy Padi	Huzurabad	T
11.	Sri Prabhakar Reddy Kotta	Dubbak	T
12.	Sri Padma Rao T.	Secunderabad	T
13.	Sri Rakesh Reddy Paidi	Armur	ABSENT

(1)	(2)	(3)	
14.	Sri Rajeshwar Reddy Palla	Jangaon	T
15.	Dr. Harish Babu Palvai	Sirpur	ABSENT
16.	Sri Shanker Payal	Adilabad	ABSENT
17.	Sri Ram Rao Pawar	Mudhole	ABSENT
18.	Sri Raja Singh T.	Goshamahal	ABSENT

MR. SPEAKER PRO-TEM:- Now, election of Speaker will take place.

సభాపతి ఎన్నికపై ప్రకటన

I am to announce to the House that the following nominations have been received upto 5.00 p.m., on 13th December, 2023 i.e., the time and date fixed for receiving the nominations for election to the Office of the Speaker,:

Sl.No.	Member nominated		Proposer
(1)	(2)		(3)
1.	Sri Gaddam Prasad Kumar	(Vikarabad) -	Sri Revanth Reddy Anumula
2.	Sri Gaddam Prasad Kumar	(Vikarabad) -	Sri Bhatti Vikramarka Mallu
3.	Sri Gaddam Prasad Kumar	(Vikarabad) -	Sri Damodar Rajanarsimha C.
4.	Sri Gaddam Prasad Kumar	(Vikarabad) -	Sri Sridhar Babu Duddilla
5.	Sri Gaddam Prasad Kumar	(Vikarabad) -	Sri Srinivasa Reddy Ponguleti
6.	Sri Gaddam Prasad Kumar	(Vikarabad) -	Smt. Surekha Konda
7.	Sri Gaddam Prasad Kumar	(Vikarabad) -	Smt. Anasuya Seethakka Dansari
8.	Sri Gaddam Prasad Kumar	(Vikarabad) -	Sri Nageswara Rao Tummala
9.	Sri Gaddam Prasad Kumar	(Vikarabad) -	Sri Taraka Rama Rao Kalvakuntla
10.	Sri Gaddam Prasad Kumar	(Vikarabad) -	Sri Majid Hussain Mohammed
11.	Sri Gaddam Prasad Kumar	(Vikarabad) -	Sri Sambasiva Rao Kunamneni
12.	Sri Gaddam Prasad Kumar	(Vikarabad) -	Sri Ranga Reddy Malreddy
13.	Sri Gaddam Prasad Kumar	(Vikarabad) -	Dr. Ram Mohan Reddy T.
14.	Sri Gaddam Prasad Kumar	(Vikarabad) -	Sri Srinivas Reddy Yennam
15.	Sri Gaddam Prasad Kumar	(Vikarabad) -	Sri Makkan Singh Raj Thakur
16.	Sri Gaddam Prasad Kumar	(Vikarabad) -	Sri Manohar Reddy B.
17.	Sri Gaddam Prasad Kumar	(Vikarabad) -	Sri Mandula Samel
18.	Sri Gaddam Prasad Kumar	(Vikarabad) -	Sri Sanjeeva Reddy Patlolla
19.	Sri Gaddam Prasad Kumar	(Vikarabad) -	Sri Prakash Goud T.
20.	Sri Gaddam Prasad Kumar	(Vikarabad) -	Sri Yadaiah Kale

(1)	(2)			(3)
21.	Sri Gaddam Prasad Kumar	(Vikarabad)	-	Sri Venkatesh Kaleru
22.	Sri Gaddam Prasad Kumar	(Vikarabad)	-	Sri Lakshma Reddy Bandari
23.	Sri Gaddam Prasad Kumar	(Vikarabad)	-	Sri Zulfeqar Ali Mir

I am to further announce to the House that Sri Gaddam Prasad Kumar (Vikarabad) has been elected unanimously to the Office of the Speaker, since Sri Gaddam Prasad Kumar (Vikarabad) is the only candidate who has filed the nomination.

(Members belonging to the Treasury Benches thumped benches showing their contentment on Sri Gaddam Prasad Kumar being elected as Speaker)

I heartily congratulate Sri Gaddam Prasad Kumar and extend my best wishes to him in discharging the functions as Speaker of the Third Telangana Legislative Assembly. Now, I request Sri Gaddam Prasad Kumar to occupy the Chair. I also request the Leader of the House and the Floor Leaders of all parties to conduct him to the Chair.

(At that juncture, Sri Anumula Revanth Reddy, the Leader of the House, Sri Bhatti Vikramarka Mallu, the Deputy Chief Minister, Sri Sridhar Babu Duddilla, Sri C. Damodar Rajanarsimha, Sri Komati Reddy Venkat Reddy, Sri Uttam Kumar Reddy Nalamada, Sri Ponguleti Srinivas Reddy, Smt. Anasuya Seethakka Dansari, Sri Krishna Rao Jupally, Smt. Surekha Konda, Sri Nageswara Rao Tummala, Sri Ponnam Prabhakar, Sri Kalvakuntla Taraka Rama Rao, Sri Talasani Srinivas Yadav, Sri Srihari Kadiyam, Sri Vemula Prashanth Reddy, Sri Ahmed Bin Abdulla Balala, Sri Jaffar Hussain, Sri Kunamneni Sambasiva Rao and other Members of the House accompanied the Hon'ble Speaker upto the Chair and congratulated the Hon'ble Speaker for having been elected as the Speaker of the Legislative Assembly.)

10.50 ఉ. **శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి:-** మూడవ తెలంగాణ శాసనసభ యొక్క సభాధ్యక్షుడిగా శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారి ఎన్నిక ఏకగ్రీవం కావడానికి ఈ శాసనసభలో కాంగ్రెస్ పార్టీ, భారత్ రాష్ట్రసమితి, సిపిఐ, ఎంఐఎం పార్టీలు ప్రత్యక్షంగా మద్దతు పలికాయి. అదేవిధంగా భారతీయ జనతా పార్టీని కూడా సంప్రదించడం జరిగింది. వారు కూడా పరోక్షంగా ఈ ఎన్నిక ఏకగ్రీవం కావడానికి సహకరించారు. సభాపక్ష నాయకుడిగా మా సభ్యులకు, భారత రాష్ట్రసమితి అధ్యక్షుడు మరియు శాసనసభ్యులకు మరియు ఎంఐఎం సభ్యులు అక్బరుద్దీన్ ఓవైసి గారికి, సిపిఐ పార్టీ నాయకులందరికీ, ఆ పార్టీ అధ్యక్షులకు, శాసన సభ్యులందరికీ కూడా ఈ సభా పక్షాన మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ఈ సభ ఒక మంచి సాంప్రదాయానికి అడుగులు వేయడం, మొదటి రోజే ఒక మంచి సంప్రదాయాన్ని ముందుకు తీసుకువెళ్లడానికి అందరూ సహకరించడం జరిగింది. ఈ సంప్రదాయం భవిష్యత్తులో కూడా కొనసాగాలి. ఈ మంచి సంప్రదాయం సభా సమన్వయంతో, అందరి సహకారంతో ఈ సమావేశాలను మనం నిర్వహించుకుంటూ తెలంగాణ ప్రజల యొక్క ఆకాంక్షలను, ఆలోచనలను ఈ సభ ద్వారా ప్రతిబింబించేందుకు అవకాశం ఉంటుంది.

గడ్డం ప్రసాద్ కుమార్ గారిది నా స్వంత జిల్లా. నేను ఎక్కడి నుండి అయితే శాసనసభ్యుడిగా ప్రాతినిథ్యం వహిస్తున్నానో ఆ ప్రాంతం వారు. వికారాబాద్‌కి చరిత్రలోనే గొప్ప పేరు ఉంది. నిజాం సర్కార్ పాలనలో రుగ్మతలున్న చాలామందికి వికారాబాద్ గుట్ట మీద వైద్య సహాయం అందించేవారు. వివిధ రకాల ఇబ్బందులు ఉన్న వారందరికి వికారాబాద్ గుట్ట మీద వైద్యం చేస్తే ఆ రుగ్మతలు తగ్గి సమస్యలు పరిష్కారం అవుతాయని తెలుసు. ఇప్పటికీ కూడా అక్కడి వాతావరణం, అక్కడి గాలి, అక్కడి నేల మంచి వైద్యానికి ఉపయోగపడే ప్రాంతం. ఆ ప్రాంతం నుండి వచ్చిన గడ్డం ప్రసాద్ కుమార్ గారు మన మూడవ శాసనసభకు స్పీకర్‌గా ఎన్నిక కావడం ద్వారా సమాజంలో ఉన్న ఎన్నో రుగ్మతలు, సమస్యలపై ఈ సభలో వారి నాయకత్వాన చర్చ జరిగి పరిష్కారం అవుతాయని చెప్పి నేను స్పష్టంగా భావిస్తున్నాను, ఆశిస్తున్నాను.

వారిది అతి సామాన్యమైన కుటుంబం. చిన్న వయసులోనే వారు తండ్రిని కోల్పోయి, కుటుంబ బాధ్యతను తీసుకుని ఎనిమిది మంది సోదరీమణుల మధ్యలో ఒక్కడిగా, చిన్న వయసులోనే కుటుంబ బాధ్యతను భుజాల మీద వేసుకొని, ఎనిమిది మంది ఆడపడుచులను సమన్వయం చేసుకుంటూ, సమాజంలో కుటుంబం యొక్క గౌరవాన్ని నిలబెడుతూ, ఏ లోటు రాకుండా సోదరీమణుల అందరినీ కూడా ఆరోజు నుండి ఈరోజు వరకు కూడా సమన్వయంతో ముందుకు తీసుకువెళుతున్నారంటే ఉమ్మడి కుటుంబం ఎలా ఉండాలి, ఉమ్మడి కుటుంబంలో కుటుంబ సభ్యులకు ఉండే సమస్యలని వారు అడుగకముందే గుర్తించి, పరిష్కరించడం తెలిసిందంటే వారు ఎంత అనుభవజ్ఞులో మనకు అర్థం అవుతుంది. అదేవిధంగా, ఈ శాసనసభ కూడా స్పీకర్ గారి కుటుంబం. మనందరం కూడా వారి కుటుంబంలో సభ్యులం. అది ప్రతిపక్షమో, పాలకపక్షమో, విపక్షమో అనే విభేదాలు లేకుండా సభ్యులంటే ఈ సభ యొక్క సభ్యులు, ఆ సభ్యులు లేవనెత్తే అంశాలను, వారు లేవనెత్తిన అంశాల్లోని లోతును దృష్టిలో పెట్టుకొని తప్పకుండా స్పీకర్ గారు ఆ సమస్యలకు పరిష్కారం చూపిస్తారు.

ఒక ఉమ్మడి కుటుంబాన్ని నడిపించడం, సమన్వయం చేయడం, సమాజంలో ఆ కుటుంబం యొక్క గౌరవాన్ని నిలబెట్టడం తెలిసిన వ్యక్తులు ఈ సభకు సభాధ్యక్షులు అయ్యారంటే మనందరి యొక్క హక్కులను తప్పకుండా వారు కాపాడుతారు.

అదేవిధంగా ఒక ఎంపిటిసిగా వారి రాజకీయ ప్రస్థానం మొదలై, వారు ఎంపిపి అవడం, 2008 ఉప ఎన్నికలలో శాసనసభ్యుడిగా ఎన్నికవడం జరిగింది. తిరిగి వారు 2009లో శాసన సభ్యుడిగా ఎన్నికవడం, తరువాత వారు మంత్రిగా సేవలందించడం, హ్యాండ్లూమ్ వీవర్స్ యొక్క లోన్స్ వంటి సమస్యలను పరిష్కరించడంలో క్రియాశీలక పాత్ర పోషించడం జరిగింది.

11.00 ఉ. కీర్తిశేషులు పెద్దలు జైపాల్ రెడ్డిగారు కేంద్రంలో అర్బన్ డెవలప్‌మెంట్ మినిస్టరుగా ఉన్నప్పుడు వికారాబాద్ పట్టణాన్ని శాటిలైట్ టౌన్‌గా గుర్తించి, ఢిల్లీకి వెళ్ళి అక్కడ పెద్దలతో మాట్లాడి, వికారాబాద్ పట్టణానికి 2200 కోట్ల రూపాయలను మంజూరు చేయించి, అక్కడ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి ప్రజలయొక్క సేవలో మీరు ముందున్నారు.

అక్కడ మెడికల్ కాలేజీ కావాలని వారే స్వయంగా ఒక ప్రతిపాదన తీసుకువచ్చి, మెడికల్ కాలేజీని మంజూరు చేయించారు. అక్కడ స్టాఫ్‌కి సంబంధించిన ఇతర అంశాలు కూడా ఉంటే, వారే అక్కడ నుంచి ఆదేశాలు ఇచ్చి ఆ సమస్యలను కూడా పరిష్కరించారు. అప్పా జంక్షన్ నుంచి వికారాబాద్-మన్నెగూడ చౌరస్తా వరకు రోడ్లను విస్తరించడంలో కూడా వారు ప్రత్యేకమైన చొరవ చూపించి ఆ ప్రాంతం యొక్క అభివృద్ధికి వారు ఎప్పుడూ మర్చిపోకుండా పనిచేశారు.

ఎన్నికలలో ఒకవేళ ఫలితాలు వారికి అనుకూలంగా జరగకపోయినా కూడా వారు ఎప్పుడూ ప్రజలకు దూరంగా ఉండలేదు. ఈరోజు శ్రీ గడ్డం ప్రసాద్‌కుమార్ గారి లాంటి వ్యక్తులు సునిశిత దృష్టితో, సమస్యల అవగాహనతో, సభ్యుల సమన్వయంతో వారి నాయకత్వంలో ఈ శాసనసభను ఒక ఆదర్శవంతమైన సభగా నడిపించడానికి మనందరికి వారు ఒక దశ దిశ నిర్దేశిస్తారు.

ఎంపిటిసి నుంచి శాసన సభాపతిగా ఈరోజు ఈ బాధ్యతలను నిర్వహించే వరకు.. వారియొక్క రాజకీయ ఎదుగుదల కావచ్చు, ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కావచ్చు, వారి యొక్క కృషిని అభినందిస్తున్నాను. నేను ఏ ప్రాంతం నుంచి అయితే శాసన సభ్యునిగా ఎన్నిక అయ్యానో మా ప్రాంతానికి సంబంధించిన శాసన సభ్యులే, ఆ ప్రాంత నివాసే డాక్టర్ మర్రి చెన్నారెడ్డిగారు .. ఒకప్పుడు వికారాబాద్ ప్రాంతం నుంచి వచ్చి దేశ రాజకీయాలలోనే అత్యంత క్రియాశీలకపాత్ర పోషించారు. అదే ప్రాంతం నుంచి వచ్చిన శ్రీ గడ్డం ప్రసాద్‌కుమార్‌గారు ఈ సభా అధ్యక్షుడిగా ఎన్నికవడం, ఈ ఎన్నిక జరగడానికి సహకరించిన మిత్ర పక్షాలను, ప్రతిపక్షాలను మరొక్కసారి అభినందిస్తూ, ఈ సభలో సభ్యులయొక్క అందరి హక్కులను వారు కాపాడతారనే నమ్మకంతో వారిని అభినందిస్తున్నాను. వారి నాయకత్వంలో మేమందరం కూడా రాష్ట్రానికి మేలు జరిగే విధంగా కార్యక్రమాలను తీసుకుంటామని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క :- అధ్యక్షా, తెలంగాణ మూడవ శాసనసభకి స్పీకరుగా ఎన్నికైనటువంటి మీకు ముందుగా హృదయపూర్వకమైన అభినందనలు తెలియజేస్తున్నాను. ప్రజాస్వామ్య స్ఫూర్తిని పూర్తిగా కాపాడాలనేటువంటి ఆలోచనతో సభలో ఉన్నటువంటి అన్ని రాజకీయ పార్టీలకు సంబంధించినటువంటి ఫ్లోర్ లీడర్లందరూ కూడా మీ ఎన్నికను ఏకగ్రీవంగా చేసినందుకు, ప్రజాస్వామ్య అత్యున్నతమైనటువంటి దేవాలయంగా భావించేటువంటి ఈ శాసనసభకి మీ ఎన్నిక తప్పనిసరిగా వన్నె తెచ్చిందనే నేను భావిస్తున్నాను.

మీరు వెనుకబడిన ప్రాంతం నుంచే కాకుండా సమాజంలో ఉన్నటువంటి అత్యంత పేదవాళ్ళ సమస్యలన్నీ తెలిసినటువంటి వ్యక్తిగా మూడుసార్లు శాసనసభకు ఎన్నికైనారు. స్థానిక సంస్థల నుంచి ప్రాతినిధ్యం వహించినటువంటి వ్యక్తిగా, మీ శాసనసభా స్థానం తప్పనిసరిగా ఈ సభలో ప్రజల సమస్యలపైన లోతుగా

చర్చించడానికి పెద్దఎత్తున ఉపయోగపడుతుందని మేమందరం భావిస్తున్నాం, ఆశిస్తున్నాం కూడా.

మీరు గతంలో షెడ్యూల్డ్ క్యాస్ట్ వెల్ఫేర్ కమిటీ సభ్యులుగా, ఆ తరువాత ఛైర్మన్‌గా కూడా ఉండి ఆ సమస్యలపైన ఛైర్మన్‌గా మీరు చూపించినటువంటి చొరవ కూడా ఈ సమాజంలో ఉన్నటువంటి షెడ్యూల్డ్ క్యాస్ట్ సమాజానికి పెద్దఎత్తున ఉపయోగపడిందని చెప్పడానికి నాకు ఎటువంటి సందేహం లేదు. అలాగే మీరు గతంలో హ్యాండ్‌లూమ్స్ శాఖా మంత్రిగా పనిచేసినపుడు చేనేత కార్మికుల యొక్క బాధలను అర్థం చేసుకుని వాటిపై ప్రత్యేక చొరవ తీసుకుని వారి లోన్లను మాఫీ చేయడం కొరకు మీరు చేసినటువంటి ప్రయత్నం కూడా ఈ సమాజంలో ఇబ్బందుల్లో ఉన్నటువంటి ప్రజలపైన మీకున్నటువంటి మనసుకి స్పష్టంగా అద్దం పడుతుంది.

మీకున్నటువంటి అపారమైన అనుభవం ద్వారా మీలాంటి వ్యక్తులు ఈ శాసనసభ స్థానానికి సభాపతి కావడం, ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రజల ఇబ్బందులపైన, ప్రజలయొక్కసమస్యల పైన లోతుగా చర్చించడానికి పెద్దఎత్తున మీరు సమయం ఇస్తారని ఆ దిశలో సభ్యులందరికీ కూడా, వారి వారి గౌరవాన్ని కాపాడుతూనే వారికి ఇవ్వాల్సినటువంటి సమయాన్ని ఇస్తూనే, వారి హక్కులను కాపాడే ప్రయత్నంలో ఎటువంటి లోపం ఉండదనే నేను భావిస్తున్నాను.

మీరు ఈ శాసనసభకి సభాపతిగా ఎన్నిక కావడం మీతోపాటూ పనిచేసినటువంటి శాసన సభ్యునిగా మేమందరం ఈరోజు గర్విస్తున్నాము. ఎన్నో కోరికలు, ఆలోచనలు, కలలతో తెచ్చుకున్న ఈ తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తు కోసం ఈరోజు నుంచి జరిగేటువంటి ఈ శాసనసభ సమావేశాల్లో చర్చలు అర్థవంతంగా, ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా జరగడానికి మీరు సలహాలు, సూచనలు ఇస్తారని, ఆ దిశలోనే ఈ సభని ముందుకు నడుపుతారని ఆశిస్తూ మీ ఎన్నికకు సహకరించిన అన్ని రాజకీయపార్టీల ఫ్లోర్‌లీడర్స్ అందరికీ నేను నా హృదయపూర్వకమైన అభినందనలను తెలియజేస్తున్నాను.

ఇప్పుడే సభానాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు చెప్పినట్లు, భవిష్యత్తులో కూడా ఈ రాష్ట్ర సమస్యలపైన, ఆ సమస్యల పరిష్కారంకోసం మనం చర్చించేటప్పుడు ఇదే స్ఫూర్తితో సభలో ఉన్న అన్ని రాజకీయపార్టీల నాయకులు ముందుకు వస్తారని, ఈ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి కోసం మనందరం కలిసి పెద్దఎత్తున పనిచేద్దామని చెప్పి ఈ సందర్భంగా మీద్వారా సభలో ఉన్న వారందరికీ విజ్ఞప్తి చేస్తూ మరొక్కసారి నా హృదయపూర్వకమైన అభినందనలను మీకు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను అధ్యక్షా.

11.10 ఉ. **శ్రీ డి. శ్రీధర్ బాబు** :- అధ్యక్షా, మొదటగా మూడవ తెలంగాణ శాసనసభకి తమరు సభాపతిగా ఎన్నిక కావడం మా అందరికీ కూడా హర్షణీయం. ఈ సందర్భంగా తమరికి నా అభినందనలు కూడా తెలియజేస్తున్నాను. మీకున్న అపార రాజకీయ అనుభవం మరియు మీ రాజకీయ ప్రస్థానం మొదటగా ఎన్.ఎస్.యు.ఐ. తరువాత యూత్ కాంగ్రెస్, సీనియర్ కాంగ్రెస్ లీడర్‌గా కొనసాగుతూ, ఈ రోజు పార్టీపరంగానే కాకుండా మీరు శాసనసభ్యులుగా మూడుసార్లు ఎన్నిక కావడం, ప్రజాసమస్యలను పరిష్కార మార్గంలో పెట్టడానికి మీరు చూపించిన చొరవ అభినందనీయం. అలాగే మీరు తీసుకున్న అనేక అభ్యుదయ అడుగులు తప్పకుండా రాబోయే తరాలకి ఐడియలిస్టిక్‌గా, ఆదర్శనీయంగా నిలుస్తాయని విశ్వసిస్తున్నాను. ఆ క్రమంలోనే మీరు

మొదటగా ఎంపిటిసిగా, తరువాత మండల అధ్యక్షుడిగా, తదుపరి శాసన సభ్యుడిగా, ఛైర్మన్‌గా విజయవంతంగా బాధ్యతలు నిర్వహించారు.

తరువాత పెద్దలు శ్రీ దామోదర్ రాజనరసింహగారి అధ్యక్షతన ఏర్పాటైన ఎస్.సి. సబ్‌ప్లాన్ విషయంలో ఒక ప్రధానమైన, విధానపరమైన నిర్ణయం, దేశ చరిత్రలోనే చిరస్మరణీయంగా నిలిచిపోయే విషయంలో మీరు కూడా ప్రధాన భాగస్వాములుగా వ్యవహరించారు. ఆ క్రమంలో మీరు ప్రజా జీవితంలో, ప్రజల సంక్షేమం విషయంలో వారికి దగ్గరగా ఉండాలని, ఓడినా కూడా, మీకు నేనున్నానని ఒక ధైర్యాన్నిచ్చి, ముందుకు నడిపిన వైనాన్ని ఈరోజు గుర్తుకు తెచ్చుకుంటున్నాను. మీరు చేనేత మరియు జౌళి శాఖకి మంత్రిగా ఉన్నప్పుడు, ఆనాడు ఉమ్మడి రాష్ట్రంలో రైల్వే స్టేషన్లు, విమానాశ్రయాల్లో, కాలేజీలు, బస్టాండుల్లోగాని తమరు చేనేత పరిశ్రమను ప్రోత్సహించాలని అనేక స్టాల్స్ పెట్టడం, ఆ క్రమంలో చేనేత మరియు జౌళి శాఖకు చెందిన కార్మికులను ఆదుకోవాలని పెట్టుకున్న ప్రధానమైన ఉద్దేశాన్ని కూడా ఈ సందర్భంలో నేను జ్ఞప్తికి తీసుకువస్తున్నాను.

మూడవ శాసన సభకి సంబంధించి తెలంగాణ రాష్ట్రంలో ఒక మంచి సాంప్రదాయాన్ని నేడు మనం ఏర్పాటుచేసుకునేలా, మన సభానాయకులు, ముఖ్యమంత్రిగారు ప్రతిపాదించిన మీ అభ్యర్థిత్వాన్ని మేము కోరగానే బిఆర్ఎస్ పార్టీవారు గాని, ఎంఐఎం పార్టీవారుగాని, అదే విధంగా బీజేపి పార్టీవారు గాని, ఒక మంచి సాంప్రదాయాన్ని నెలకొల్పుతూ, మన రాష్ట్రాన్ని ఒక ఆదర్శవంతమైన రాష్ట్రంగా, శాసనసభ వ్యవహారాలకి సంబంధించి ముందుకు తీసుకువెళ్లాలనే వారి ఆలోచనకి మేము కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాము. గౌరవ శాసనసభ్యుల హక్కులకి సంబంధించి రాజ్యాంగంలో వారికి కల్పించిన హక్కులను కాపాడే క్రమంలో మీరు వారికి అండగా నిలబడతారని, ఈ సభను సజావుగా నడపడానికి మేము ప్రతిపక్షానికి చెందిన శాసన సభ్యులందరినీ కూడా కోరుతున్నాము. గౌరవ స్పీకర్‌గారు ఏ నిర్ణయం తీసుకున్నా, సభా సాంప్రదాయాలు, రూల్స్ అండ్ ప్రొసీజర్స్ ప్రకారం వారు తీసుకునే నిర్ణయాలకు పూర్తి స్థాయిలో సపోర్ట్ చేస్తారనే ఆశాభావంతో, మరొకసారి మీరు శాసనసభాపతిగా ఆ స్థానంలో కూర్చుంటే ప్రత్యేకంగా మా కుటుంబానికి సంబంధించి మా నాన్నగారు శ్రీపాదరావు గారు అదే ఛైర్‌లో, ఇదే శాసనసభలో అనేక సంవత్సరాలు శాసనసభాపతిగా వారు ఈ శాసనసభను నడిపించిన వైనాన్ని మరొకసారి గుర్తుచేసుకుంటూ, మీరు ఈ శాసనసభని ఐదు సంవత్సరాల పాటు దిగ్విజయంగా నడుపుతూ, తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రజా సమస్యలను ఈ శాసనసభ వేదిక ద్వారా దీర్ఘంగా చర్చించాలనే ఆలోచన చేసే మా ప్రభుత్వానికి మీరు దశ, దిశను ఇవ్వాలని కోరుకుంటూ, మరొకసారి మీకు అభినందనలు తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. తారక రామారావు:- అధ్యక్షా, ముందుగా శాసనసభ అధిపతిగా ఎన్నికైన మీకు హృదయపూర్వకమైన అభినందనలు మా పార్టీ పక్షాన, మా అందరి పక్షాన తెలియజేసుకుంటున్నాను. మా పార్టీ అధ్యక్షులు, పెద్దలు శ్రీ కేసీఆర్‌గారు ప్రమాదవశాత్తు గాయపడి, హాస్పిటల్‌లో ఉన్నప్పటికీ, ఎప్పుడైతే ఈ ప్రతిపాదన శ్రీ శ్రీధర్‌బాబుగారి ద్వారా వారికి చేరిందో, వారు వెంటనే, ఒక్క క్షణం కూడా సంకోచించకుండా, రెండో ఆలోచన కూడా లేకుండా, తప్పకుండా సహకరించవలసిందిగా మాకు ఆదేశమిచ్చి, ఏకగ్రీవంగా ఎన్నిక కావడానికి ఏర్పాటుచేశారు. దానికి

అనుగుణంగానే నిన్న మీ నామినేషన్ కార్యక్రమంలో మేమందరం కూడా పాల్గొనడం జరిగింది. 2009లో శాసనసభకి ఎన్నిక అయిన నాడు నేను కూడా మీతో సహచర శాసన సభ్యుడిగా ఉన్నాను.

ఆనాడు తెలంగాణ ఉద్యమంలో మీరు మీ వంతు పాత్రను పోషించారు. 2012 నుండి 2014 వరకు మీరు చేనేత శాఖకు మంత్రిగా పనిచేసే క్రమంలో ఆనాడు ఒక సందర్భంలో నేను మీ దగ్గరకు వచ్చి మీరు సిరిసిల్లకు రావాలని కోరడం జరిగింది. రాష్ట్రం మొత్తంలోనే టెక్స్‌టైల్ అంటే సిరిసిల్ల కాబట్టి మీరు తప్పకుండా రావాలి అంటే మీరు కొంత సంకోచం వ్యక్తం చేశారు. ఉద్యమం ఉధృతంగా జరుగుతున్నది, నేను మంత్రిగా ఉన్నాను, ఈ సమయంలో అక్కడికి వస్తే ఏమన్నా ఇబ్బంది ఉంటుందా అంటే, లేదు మనం కలిసే పోదాం అని నేను చెబితే, మీరు రావడం, అక్కడ కార్మికుల సమస్యలు విని, చాలా సమస్యల పరిష్కారానికి బ్రహ్మాండంగా మీ స్థాయిలో మీరు కృషిచేసినందుకు కూడా మనస్ఫూర్తిగా ఈరోజు మరొకసారి మీకు అభినందనలు, ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ఈరోజు ఒక ఉన్నతమైన సాంప్రదాయానికి తెర తీస్తూ శాసనసభాపతిగారి ఎన్నిక చేపట్టడం జరిగింది. ఆనాడు పెద్దలు శ్రీ సిరికొండ మధుసూదనాచారి గారు, శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డిగారు తదనంతరం మీరు ఆ స్థానాన్ని అలంకరించారు. గతంలో వారు ఇద్దరూ కూడా నెలకొల్పిన సాంప్రదాయాలు, కాపాడిన విలువలు వాటన్నిటిని మీరు కూడా పరిరక్షిస్తారని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తూ, మీ ఉన్నతికి మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నాను. ఇప్పుడే పెద్దలు ముఖ్యమంత్రిగారు, ఉపముఖ్యమంత్రిగారు మరియు మంత్రివర్యులు చెప్పినట్లు ఈ సభ అందరి సభ. ఈ సభలో ఉండే ప్రతి సభ్యుడియొక్క గౌరవాన్ని, ప్రతి సభ్యుడి యొక్క హక్కులను, ముఖ్యంగా ప్రజల తరఫున మాట్లాడే ప్రతి నాయకుడి యొక్క గొంతుని వినిపించే విధంగా ఆ బాధ్యతను మీరు తప్పకుండా సమర్థవంతంగా నిర్వహిస్తారని మనస్ఫూర్తిగా ఆశిస్తూ, ఒక సామాన్య ఎంపిటిసి స్థాయి నుండి ఈరోజు శాసనసభ స్పీకర్‌గా ఎదిగిన మీ జీవితం మరియు రాజకీయ ప్రస్థానం ఏదైతే ఉందో అది చాలామందికి స్ఫూర్తిదాయకంగా ఉంటుందని మనసారా ఆకాంక్షిస్తూ, మీ బాధ్యతలో మీరు వందశాతం విజయం సాధించాలని మా పార్టీ తరఫున కోరుకుంటూ, మరొక్కసారి మీకు అభినందనలు అధ్యక్షా. థాంక్యూ.

جناب احمد بن عبداللہ بلالہ (JANAB AHMED BIN ABDULLAH BALALA): اسپیکر صاحب! میں میری پارٹی کی جانب سے آپ کو تیسری تلنگانہ قانون ساز اسمبلی کے اسپیکر کے انتخاب کے موقع پر مبارکباد پیش کرتا ہوں۔ ہم سب کا تعاون آپ کے ساتھ رہے گا۔ جس طریقہ سے مجلس اتحاد المسلمین ہمیشہ ایوان میں اقلیتوں اور مظلوم طبقات کی آواز اٹھاتی آئی ہے، میں امید کرتا ہوں کہ اس بار بھی ہماری آواز کو جو اس ایوان میں عوام کی ترجمانی کرتی ہے، اس کو اٹھانے کے لئے آپ ہمیں پورا موقع دیں گے۔ ہماری پارٹی کی جانب سے ہم آواز کو بچانے میں آپ کو ہمارا پورا تعاون رہے گا۔ ہم امید کرتے ہیں کہ ہم کو بھی عوام کی ترجمانی کرنے کا یہاں پر زیادہ سے زیادہ موقع دیا جائے گا۔ میں میری پارٹی کی جانب سے اور ہمارے تمام ایم ایل ایز کی جانب سے آپ کو بہت بہت مبارکباد دیتا ہوں۔ شکریہ۔

11.20 ఉ. శ్రీ కూనంనేని సాంబశివరావు :- అధ్యక్షా, ఈనాడు మూడవ శాసనసభ స్పీకర్‌గా బాధ్యతలు చేపట్టిన శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారికి నా తరఫున , భారత కమ్యూనిస్టు పార్టీ తరఫున హృదయపూర్వక శుభాకాంక్షలు. రాజకీయాలంటే ఒక పవిత్రమైన వ్యాపకమని మీకు తెలుసు, ఇక్కడున్న సభ్యులందరికి తెలుసు. శాసన సభ దేవాలయంలాంటిది. బయట ఎన్ని ఉన్నా దేవాలయంలో

ప్రవేశించేటప్పుడు చెప్పులు బయట వదిలి ఎలా లోపలికి వెళతామో, శాసనసభలోకి ప్రవేశించేటప్పుడు విడివిడి ఆలోచనలు, వేరు వేరు ఆలోచనలు ఉన్నా వాటన్నింటిని బయట వదిలివేసి ప్రజలకు సంబంధించి ప్రజాస్వామ్య పరిపుష్టి కొరకు అందరం లోపలికి రావాలి. ఆ క్రమంలోనే మనకు తెలుసు.. ఇప్పుడు మీరు రాజ్యాంగబద్ధంగా స్పీకర్‌గా ఎన్నికయ్యారు. రాజ్యాంగంలో స్పష్టంగా రాయబడింది. ప్రజలు తమకు తాము రాసుకొని అంబేద్కర్‌గారి అధ్యక్షతన అయినప్పటికి కూడా అందులో పొందుపరచిన అంశం.. తమకు తాము రాజ్యాంగాన్ని రచించుకొని తమకు తాము అర్పణ చేసుకున్నాము అనే అంశాన్ని అందులో ప్రస్తావన చేయబడింది. అలాగే ప్రజాస్వామ్యానికి అబ్రహాం లింకన్‌గారు "of the people, for the people and by the people" అనే నిర్వచనం ఇచ్చారు. అంటే మొత్తంగా చూస్తే ప్రజలు కేంద్రబిందువుగా ఉంటారు. ఆ ప్రజల సమస్యలు ప్రతిబింబించే విధంగా శాసనసభ పని చేయాల్సిన అవసరం ఉంటుంది. ఆ క్రమంలో మీకు ముందు అనేకమంది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఏర్పాటైనప్పటి నుంచి చాలా గొప్ప గొప్పవారు శాసనసభ స్పీకర్లుగా పని చేశారు. శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు గారి దగ్గరి నుంచి శ్రీ శ్రీపాదరావుగారు కానీ, లేకపోతే ఈ మధ్య కాలంలో సురేష్‌రెడ్డిగారు కానీ, నాదెండ్ల మనోహర్‌గారు ఇంకా అనేకమంది వారివారి విలువలతో కూడిన శాసనసభ అధ్యక్షులుగా వారి వారి విలువలను ఇక్కడ పోగుచేసి, తద్వారా ఈ శాసనసభ నిర్వహణకు ఒక అందం, రూపం, కల్పించారు. వారిని మీరు అధ్యయనం చేయాలని, వారి అడుగుజాడల్లో నడిచి శాసనసభకు మరింత వన్నె తీసుకొని రావాలని కోరుకుంటున్నాను.

అలాగే మాలాంటి చిన్న పార్టీలు.. బయట మాకు లక్షలాది మంది అభిమానులున్నా శాసనసభలోకి వచ్చేసరికి ఇదొక ఘట్టం. ఒక్కరమే కమ్యూనిస్టు పార్టీ సభ్యునిగా రావడమనేది మాకైతే ఒక విచారకరమైన ఘట్టం. అయినా సరే, మీరు ఇక్కడ మీ సాంకేతికతను బట్టి సమయాన్ని కేటాయించడం అనే అంశం కాకుండా ప్రజలకు సంబంధించిన సమస్యలు వచ్చినప్పుడు ఆ సమస్యల ప్రస్తావన చేయడం కోసం తగు సమయాన్ని మాకు కూడా కేటాయించాలి. అలాగే ఇరు వర్గాలు కూడా అటు అధికారపక్షం, ఇటు ప్రతిపక్షం ఇరువురు కూడా.. సహజంగా మనం చాలా సభలు చూశాము. ఆవేశకావేశాలు, ఉద్రిక్తతలతో, అన్‌పార్లమెంటరీ లాంగ్వేజ్ వంటివి వాడిన సందర్భాలను చూశాము. మీరు ప్రశాంతంగా కనపడుతున్నారు. మీరు 2009వ సంవత్సరంలో శాసనసభ్యులుగా ఉన్నప్పుడు నేను కూడా ఉన్నాను. మీరు సహజంగానే శాంతమూర్తులు, ఓపికమంతులు. మీరు మీ ముఖ కవళికల ద్వారానే మీ కనుసైగల ద్వారానే అందరి ఆవేశకావేశాలు సద్దుమణుగుతాయని ఆశిస్తూ, ఆ విధంగా ఒక పరిపూర్ణమైన స్పీకరుగా గొప్పపేరు, ప్రఖ్యాతులు మీరు పొందాలని కోరుకుంటూ, ఆశిస్తూ, మీకు మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నాను.

శ్రీ తువ్వల నాగేశ్వరరావు:- అధ్యక్షా, గౌరవశాసనసభ అధ్యక్షులుగా ఎన్నికైన మీకు అభినందనలు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా పెద్దలు చెప్పిన అంశాలతోపాటు శాసనసభ గౌరవ, మర్యాదలు, దీని యొక్క ఔన్నత్యం, దీని యొక్క ప్రాశస్త్యం, దీని యొక్క అవసరం రాష్ట్ర సమస్యల పట్ల, ప్రజల సమస్యల పట్ల మనం మాట్లాడాల్సిన తీరు, పరిష్కరించాల్సిన పద్ధతులకు భిన్నంగా గతంలో కొన్ని

తప్పుదారుల ద్వారా లేకపోతే ఆవేశకావేశాలకు, లేకపోతే వ్యక్తిగత దూషణలకు, ఇది వేదికగా చేసుకొని కొంత అపప్రద, మోసిన మాట వాస్తవం. భవిష్యత్తులో ఈ సభాగౌరవ, మర్యాదలను కాపాడుకుంటూనే ఈ రాష్ట్రప్రజాసమస్యలను తీరుస్తూనే మన శాసనసభ దేశానికి ఒక ఔన్నత్యాన్ని, ఒక కీర్తిని, మనల్ని చూసి ఇతర శాసనసభలు నేర్చుకునే విధంగా నాతోపాటు గౌరవసభ్యులందరూ ప్రవర్తించాలని, తద్వారా మన సభకు ఔన్నత్యాన్ని, గౌరవాన్ని ఆపాదించేటట్టుగా మీకు ఆ భగవంతుడు శక్తిని ఇవ్వాలని దేవున్ని ప్రార్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి :- తెలంగాణ రాష్ట్ర మూడవ శాసనసభ స్పీకరుగా యునానిమస్‌గా ఎన్నుకోబడిన మీకు మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నాను. మీరు రాజకీయంగా ఎంపిటిసి నుంచి జీవితాన్ని మొదలుపెట్టి మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా, ఒకసారి మంత్రిగా కూడా పని చేశారు. ఈ సభ పట్ల మీకు పూర్తి అవగాహన ఉన్నది. యునానిమస్‌గా ఎన్నుకోబడిన మీరు అటు ప్రతిపక్షంలో ఉన్న వారిని, ఇటు స్వపక్షంలో అధికారపక్షం వారిని అందరిని బ్యాలెన్స్ చేస్తూ తెలంగాణ ప్రజల ఆశయాలకు అనుగుణంగా ఏదైతే మంచి చేద్దామని ఈ సభలోకి వచ్చిన మా అందరికి ఒక పెద్దదిక్కుగా సూచనలు చేస్తూ అందరికి మంచి జరిగే విధంగా మీరు తోడ్పడుతారని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, మీరు యునానిమస్‌గా ఎన్నుకోబడడానికి సహకరించిన అన్ని ప్రతిపక్షపార్టీలను మనస్ఫూర్తిగా నేను కూడా అభినందిస్తూ, మరొకసారి మీకు అభినందనలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పొన్నం ప్రభాకర్ :- అధ్యక్షా, మీరు శాసనసభా అధిపతిగా ఎన్నికైనందుకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. మీరు గతంలో విద్యార్థి సంఘ నాయకుడుగా పని చేశారు. ముఖ్యంగా చేనేత వర్గానికి సంబంధించిన టెక్స్‌టైల్‌శాఖ మంత్రిగా పని చేశారు. ఇంతకుముందు గౌరవ శాసనసభ్యులు చెప్పినట్లుగా ఆనాడు పార్లమెంటు సభ్యుడిగా సిరిసిల్లకు ప్రాతినిధ్యం వహించేటప్పుడు గౌరవ శాసనసభ్యులు కేటీఆర్‌గారు, మీరు, మనమందరం కూడా ఆనాడు కావూరి సాంబశివరావుగారిని కూడా తీసుకొచ్చి ఆ సమస్యల పట్ల మీకు అవగాహన ఉంది. ఈరోజు కూడా ఒక బిసి వెల్ఫేర్ మంత్రిగా సభలో మనందరి ఆకాంక్ష కూడా అట్టడుగు వర్గాలకు సంబంధించి చేయూతనివ్వాలి, వాళ్లందరిని పైకి తీసుకొనిరావాలనే అంశం మీద మీరు కూడా ఆయా వర్గాలకు సంబంధించిన ప్రతినిధిగా, వాళ్ల సమస్యలు తెలిసిన వ్యక్తిగా తప్పకుండా సభ చర్చలో దానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని బలహీనవర్గాలకు సంబంధించి కానీ, దళితులు, గిరిజనులు, మైనారిటీలకు సంబంధించిన అంశాలు వచ్చినప్పుడు వాటిని కొద్దిగా సానుకూలతగా చూసి మన ప్రభుత్వమున్నా, ఏ ప్రభుత్వం ఉన్నా వాటికి ఎక్కువగా న్యాయం జరిగే విధంగా మీ యొక్క సభా కార్యక్రమాల ద్వారా ముందుకు పోతూ సభ్యులందరికి మార్గనిర్దేశం చేయాలని ఆకాంక్షిస్తున్నాను. మీరు మాజీ ఎన్ఎస్‌యుఐ నాయకుడి నుంచి ఈరోజు సభాపతిగా ఎదిగిన సందర్భంగా మరొక్కసారి వ్యక్తిగతంగా హృదయపూర్వకంగా అభినందనలు తెలియజేస్తూ, శాసనసభాధిపతిగా, మా అందరికి రక్షకుడిగా శాసనసభ లోపల మూడవ తెలంగాణ శాసనసభ్యుల గౌరవాన్ని పెంపొందించే విధంగా మీ మార్గదర్శకత ఉంటుందని ఆశిస్తూ మరొక్కసారి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు :- అధ్యక్షా, మీరు గౌరవ శాసనసభ స్పీకర్‌గా ఎన్నికైనందుకు హృదయపూర్వకంగా

ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గడచిన 15సంవత్సరాల నుంచి సాన్నిహిత్యం, మీ యొక్క పరిచయం, మీ ప్రవర్తన ప్రజల పట్ల మీరు చూపించే ప్రేమ, అభిమానం కావచ్చు, అట్టడుగు స్థాయి నుంచి వచ్చి ఒక ఉన్నత స్థాయికి మీరు రావడం జరిగింది. అందుకు మిమ్మల్ని అభినందిస్తూ ఏ లక్ష్యంతో తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామో ఆ లక్ష్యసాధనలో అన్ని రంగాలల్లో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా ఉండాలని అమరవీరులు ఆకాంక్షించారో, ఆ లక్ష్యసాధనలో ఈ శాసనసభను, శాసనసభ ఔన్నత్యాన్ని పెంచే విధంగా, వ్యక్తిగత దూషణలకు వెళ్లి ఈ పదవి యొక్క, సభ యొక్క ఔన్నత్యాన్ని, గౌరవానికి భంగం కలగకుండా, ఏది ఆలోచన చేసినా ఎవ్వరు మాట్లాడినా వ్యక్తిగతంగా కాకుండా ప్రజలే కేంద్ర బిందువుగా ఆలోచన చేసి ప్రజా సమస్యల పట్ల స్పందించే విధంగా దిశానిర్ధేశం చేస్తూ మీకు గొప్ప పేరు వచ్చేవిధంగా గతానికి భిన్నంగా, కొన్ని సందర్భాల్లో కొన్ని సంఘటనలు జరిగాయి, దానికి భిన్నంగా ఈ యొక్క రాష్ట్ర శాసనసభ ఔన్నత్యం దేశానికి ఆదర్శంగా ఉండే విధంగా మీకు కీర్తి ప్రతిష్టలు తెచ్చే విధంగా ఉండాలని చెప్పి ఆ భగవంతున్ని ప్రార్థిస్తూ, మూడవ శాసనసభకు స్పీకర్‌గా ఎన్నికైన మీకు మరొక్కసారి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

11.30 ఉ. **శ్రీ తలసాని శ్రీనివాసయాదవ్** :- గౌరవనీయులు ప్రసాద్‌కుమార్ గారు ఈరోజు శాసన సభాపతిగా ఎన్నికైనారు. ఈ శుభ సందర్భంలో వారికి మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నాను. స్వతంత్ర భారతదేశంలోని ప్రజాస్వామ్యంలో శాసనసభ అనేది చాలా పవిత్రమైనది. ఇది ఒక దేవాలయం లాంటిది. మీరు కూడా స్వతహాగా పేద వర్గాల నుండి వచ్చారు. పెద్ద కుటుంబం, ఎనిమిది మంది అక్కాచెల్లెళ్లు, అందులో మీరు. మరి ఈ సభ కూడా మీ కుటుంబం లాంటిదే. మా పార్టీ గౌరవ అధ్యక్షుల వారు తమరి ఏకగ్రీవ ఎన్నికకు ఆమోదం తెలపడం ద్వారా ఒక కొత్త సాంప్రదాయానికి నాంది పలికారు. మా పార్టీ అధ్యక్షుల వారిని, లెజిస్లేటివ్ ఎఫైర్స్ మినిస్టర్ గారు సంప్రదించిన అనంతరం మిమ్ములను శాసన సభాపతిగా గౌరవ ముఖ్యమంత్రి గారు యూనానిమస్‌గా ఎన్నిక చేయడం జరిగింది. ఈరోజు నుంచి మీకు పార్టీలతో సంబంధం లేదు కాబట్టి సభా సాంప్రదాయాన్ని పెంపొందించే విధంగా, అందరి శాసనసభ్యుల హక్కులను కాపాడే విధంగా మీరు సభను నిర్వహించాలని ఆశిస్తున్నాను. ఎందుకంటే, శాసనసభలో ప్రజల పట్ల, వారికి ఉన్నటువంటి అంశాల పట్ల మాట్లాడతారని, వారి యొక్క సమస్యలకు ఈ శాసనసభలో పరిష్కారం దొరుకుతుందనే విధంగా ప్రజలు ఎన్నో ఆకాంక్షలతో మమ్మల్ని ప్రతినిధులుగా పంపించడం జరుగుతుంది. ఆ విధంగా మన డెమోక్రసీలో ఉంటుంది. కాబట్టి మీకు నేను మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నాను. మా పార్టీ పక్షాన మీకు సంపూర్ణమైన సహకారం ఉంటుంది. ఈరోజు ముఖ్యమంత్రి గారు చేపట్టిన ఈ కార్యక్రమంలో మీరు శాసనసభ సభాపతిగా ఆ స్థానంలో ఉన్నందుకు నిజంగా గర్వపడుతున్నామని నేను ఈ సందర్భంగా తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి దనసరి అనసూయ :- నమస్కారం సార్. థర్డ్ తెలంగాణ లెజిస్లేటివ్ అసెంబ్లీ స్పీకర్‌గా మీరు ఎన్నికైనందుకు చాలా సంతోషంగా ఉంది. అందుకు మీకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. మీ వ్యక్తిగత జీవితంలో గాని, రాజకీయ జీవితంలో గాని ఎన్నో రకాల ఒడుదొడుకులను ఎదుర్కొని ఈ స్థాయికి రావడం మాలాంటి

అణగారిన వర్గాల నుంచి వచ్చిన బిడ్డలకు మీ జీవితం కూడా ఆదర్శప్రాయం. స్ఫూర్తి దాయకం.

2009 సంవత్సరంలో కూడా నేను అసెంబ్లీలో ఈ సభలో ఉండటం జరిగింది. గత 5 సంవత్సరాల నుంచి మీరు, మేము అందరం పక్క పక్కనే ఒకే క్వార్టర్స్‌లో ఉండి, మీరు ఎదుర్కొన్న వ్యక్తిగత జీవితంలో మీ సతీమణి గారిని కోల్పోవడం, ఇటువంటివి అన్నీ చూసినప్పుడు, మీరు ఎంతో నిబ్బరంగా ఉన్న తీరు, ఇవన్నీ కూడా చాలా చలించిన సందర్భం. ఈరోజు మిమ్మల్ని చూస్తే చాలా గర్వంగా ఉంది. అదే కాకుండా ఒక అణగారిన వర్గాల నుంచి, అణచబడ్డ వర్గాల నుంచి వచ్చిన బిడ్డలు ఎదగాలంటే ఎన్ని కష్టాలుంటాయో తెలిసినటువంటి వ్యక్తులుగా మీ జీవితం మా అందరికీ కూడా ఆదర్శప్రాయం. మీరు ఒదుగుతూ ఎదిగిన తీరు దేశానికి ఒక ఆదర్శవంతం. తప్పకుండా మీరు మమ్మల్ని అందరినీ సమన్వయం చేసుకుని సభ యొక్క ఔన్నత్యాన్ని, హుందాతనాన్ని కాపాడతారని భావిస్తూ, ధన్యవాదాలు. సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్‌రెడ్డి :- అధ్యక్షా, మొట్టమొదటగా తమరు 3వ తెలంగాణ శాసనసభ స్పీకర్‌గా, ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు తమరికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. మీ రాజకీయ జీవితం ఎంపిటిసి నుంచి శాసన సభ్యుడిగా, మంత్రిగా పని చేసిన అనుభవం మీకు ఉన్నది. ఆ వివిధ వ్యవస్థలలో అన్ని సభల్లో, సమావేశాల్లో సభ్యుల యొక్క హక్కులు ఏ విధంగా కాపాడబడాలో ఆ అనుభవం ద్వారా మీకు అన్ని తెలుసని నేను భావిస్తున్నాను.

మీరు మృదు స్వభావిగా, అందరితో కలుపుగోలుతనంగా ఉంటారని ఒక పేరు ఉంది. మా శ్రీనివాస్ యాదవ్‌గారు అన్నట్లు ఈరోజు నుంచి మీరు కాంగ్రెస్ పార్టీ వ్యక్తి కాదు అధ్యక్షా, ఈ సభలో మా అందరికీ మీరు తండ్రిలా ఉంటారని మేము భావిస్తున్నాం. మా రెస్క్యూకు వస్తారని మేము భావిస్తున్నాం. ఎందుకంటే అధ్యక్షా, ప్రజాస్వామ్యం ప్రజ్వరిల్లాలంటే, ప్రజా సమస్యలు ఈ సభలో ప్రస్తావించబడాలి. వాటియొక్క పరిష్కారాలు కనుగొనబడాలి. ప్రజల కోసం సభ్యుల యొక్క గళం ఈ సభలో వినబడాలి. దానికోసం ప్రత్యేకంగా ఇటువైపు ఉన్న ప్రతిపక్ష సభ్యుల యొక్క హక్కులను మీరు కాపాడే విధంగా మా యొక్క గొంతు వినబడే విధంగా ఈ సభలో మీరు మా రెస్క్యూకు రావాలని మేము ఆశిస్తున్నాం. మాకే ఎక్కువ సమయం ఇవ్వబడాలి. ఇస్తారని కూడా ఆశిస్తున్నాం. పోయిన సభలో అప్పుడున్న ప్రతి పక్షాలకు ఎక్కువ టైం ఇవ్వడానికి, నేను ఎల్.ఏ. మినిస్టర్‌గా మా నాయకుడి ఆదేశాల మేరకు శాయశక్తులా ప్రయత్నం చేశాం. నిజంగానే కూడా ఇచ్చినాం. అట్లా మాకు మీరు ఎక్కువ సమయం ఇచ్చి ప్రజల యొక్క సమస్యలు ప్రస్తావించేటట్లుగా, ఇక్కడ పరిష్కారమయ్యే విధంగా మీరు వ్యవహరిస్తారని మేము ఆశిస్తున్నాం. ఏది ఏమైనప్పటికీ మీరు ఇవ్వాళ శాసన సభలో అత్యున్నత స్థానమైన పదవిలో ఉన్నారు. మరి మీరు మీ బాధ్యతల నిర్వహణలో విజయం సాధించాలని ఆ భగవంతుణ్ణి మనస్ఫూర్తిగా కోరుకుంటూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి కొండా సురేఖ :- అధ్యక్షా, ఈరోజు 3వ తెలంగాణ శాసనసభకు ఏకగ్రీవంగా మీరు స్పీకర్‌గా ఎన్నికైన సందర్భంగా ముందుగా మీకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఈ ఎన్నికకు సహకరించిన అన్ని పార్టీల నేతలకు, అదేవిధంగా మన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ ఎన్నిక ద్వారా కాంగ్రెస్ పార్టీ మళ్లీ ఒకసారి దళిత పక్షపాతి అని నిరూపించుకున్నది. నేను దాదాపుగా 5వ సారి శాసనసభకు

ఎన్నిక కావడం జరిగింది. ఆరోజు యనమల రామకృష్ణుడు గారి దగ్గర నుంచి మొదలుపెడితే కిరణ్‌కుమార్ రెడ్డి గారు, సురేష్ రెడ్డి గారు, మధుసూదనాచారి గారు, ఆ తర్వాత మీ ఆధ్వర్యంలో ఈ సభలోకి అడుగుపెట్టడం జరిగింది. ఈ సభ యొక్క పవిత్రత గురించి అందరూ కూడా చెప్పడం జరిగింది. ఒకరి మధ్య ఒకరికి ఎన్ని ద్వేషాలున్నా ఈ సభలోకి వచ్చిన తర్వాత అందరం కూడా ప్రజల కోసం, ప్రజల సమస్యల కోసమే మాట్లాడవలసి ఉంటుంది. ఈ సభలో ఎన్ని వాదోపవాదాలు జరిగినా, ఎన్ని దూషణలు చేసుకున్నా ఈ సభ తలుపు దాటంగానే అందరూ కూడా శాసనసభలో ఒక స్నేహిత భావంతో ముందుకెళతారు.

ఈ శాసనసభ యొక్క పవిత్రత గురించి ఒక చిన్న ఉదాహరణ చెబుతాను అధ్యక్షా. ఆరోజు మైసూరా రెడ్డి గారు ఈ శాసన సభలో ఉన్నప్పుడు నేను శాసన సభ్యురాలిగా ఉన్నాను. ఆయన chain smoker. ఆయన ఈ గడప దాటాడంటే స్మోకింగ్ చేసేవాడు, లోపలికి వచ్చినప్పుడు స్మోకింగ్ ఆపేవాడు. మహిళా శాసన సభ్యురాలందరికీ కూడా నేదురుమల్లి జనార్ధనరెడ్డి గారి భార్య రాజ్యలక్ష్మి గారు తినడానికి ఏమైనా తెచ్చే వారు. అందరం కలిసి శాసనసభలోనే అవి తినేటప్పుడు ఆయన సీరియస్‌గా మా దగ్గరకి వచ్చి, అమ్మా! ఈ సభకు ఒక గౌరవముంది, దీనికొక ప్రతిష్ట ఉంది, సభ లోపల ఇలాంటి కార్యక్రమాలు మీరు చేయకూడదు, తినాలనుకుంటే బయటికెళ్లి తినండి అని ఆయన ఆదేశించే వారు. అటువంటి పవిత్రత ఈ శాసనసభకు ఉన్నది. కాబట్టి ఇప్పుడు ప్రతి పక్షాలు, అధికార పక్షాలు మాట్లాడినట్లుగా మీరు ఈ సభకు ఒక తండ్రి లాంటి వాళ్లు. అదేవిధంగా ఒక ఎంపిటిసి, ఎంపిపి స్థాయి నుంచి ఈరోజు మీరు స్పీకర్ స్థానానికి రావడం మామూలు విషయం కాదు అధ్యక్షా. అందరూ కోరినట్లుగా మీరు మీ బాధ్యతలను నిష్పక్షపాతంగా నిర్వహించి ఈ శాసనసభకు ఒక హుందాతనాన్ని తెస్తారని ఆశిస్తున్నాను. మామూలుగా పదవితో కొంతమందికి వన్నె వస్తుంది. కాని మీ వ్యక్తిత్వంతో మీరు పదవికి వన్నె తెస్తారని నేను ఆశిస్తూ, మీ ద్వారా ఈ శాసన సభ మంచి సాంప్రదాయాలతో, మంచి ఆలోచనలతో ముందుకెళ్లి ప్రజా సమస్యల పరిష్కార దిశగా నడవాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటూ, మళ్లీ ఒకసారి మీకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

11.40 ఉ. | శ్రీమతి ఎన్. పద్మావతిరెడ్డి :- అధ్యక్షా, ఈ రోజు మాట్లాడటానికి అవకాశం ఇచ్చినందుకు నాకు చాలా సంతోషంగా ఉంది. ముందుగా మీరు యునానిమస్‌గా స్పీకరుగా ఎన్నికైనందుకు మా తరపున, మా కోదాడ నియోజకవర్గ ప్రజల తరపున శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. మీకు ఎనిమిది మంది సోదరీమణులు, వారందరిని కూడా మంచిగా చూసుకున్నందుకు ఒక మహిళగా నాకు చాలా సంతోషంగా ఉంది. అదేవిధంగా మా మహిళలందరి హక్కులను కూడా కాపాడుతారని మీపై పూర్తి నమ్మకం ఉందని తెలియజేస్తూ మరొకసారి మీకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను.

శ్రీ కాలె యాదయ్య :- అధ్యక్షా, తెలంగాణ రాష్ట్ర మూడవ శాసనసభ స్పీకరుగా ఎన్నికైనందుకు మొట్ట మొదట మీకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మీరు నేను పవిత్ర స్నేహితులం. ఎందుకంటే మీరు నేను ఒకేసారి ఎమ్పిటిసిలుగా ఒకే నియోజకవర్గంలో ఉన్నాము. గతంలో వికారాబాద్ సీటుకు ఇద్దరము నాలుగుసార్లు కొట్లాడడం జరిగింది. కాలక్రమేణా 2008లో అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి గారు మీకు, నాకు నచ్చచెప్పి

మీకు టికెట్ ఇవ్వడం జరిగింది. అదే సమయంలో టికెట్ ఇచ్చిన తరువాత చివరి రోజున నామినేషన్ వేయడానికి సమయం ఎక్కువ లేదని, సమయానికి చేరుకోలేమని, మిమ్ములిన్ని నాబైక్ మీద తీసుకొని వెళ్లి నామినేషన్ వేయించడం జరిగిందనే విషయం ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. మనం అపూర్వ స్నేహితులమని చెప్పడానికి నిదర్శనం ఇది. ఒకే నియోజకవర్గంలో ఉండి పక్క పక్క మండలాల నుంచి ఎమ్పిపిలుగా ఉన్నాము. కాలక్రమేణా నాకు చేవెళ్ల టికెట్ రావడం జరిగింది. మీకు వికారాబాద్ టికెట్ రావడం జరిగింది. ఆ సమయంలో ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి గారు రెండుసార్లు వికారాబాద్ వెళ్లమని అడిగారు. అందుకు నేను వికారాబాద్ వెళ్లను అని చెప్పడం జరిగింది. ఏది ఏమైనప్పటికి మొదటిసారి నామినేషన్ వేయడానికి ట్రాఫిక్ జామ్ ఉన్నందున సమయానికి నామినేషన్ వేయాలని నా బైక్ పైన తీసుకొని వెళ్లి వేయించిన సందర్భం జరిగింది. కాబట్టి అందరికంటే ఎక్కువ సంతోషం నాకు ఉంటుంది. అదేవిధంగా ప్రచారంలో భాగంగా 2008లో ప్రచారం ముగించే సమయంలో మీరు వేరే మండలంలో ఉన్నందున ఒక ఊరికి రాలేని సందర్భంలో ఆ ఊరిలో ప్రచారానికి వెళ్లినప్పుడు ఎమ్మెల్యే ఎవరని అడిగితే అక్కడ ఉన్న మేడం నన్ను చూపించిన సందర్భాలున్నాయి. అందుకే మనం అపూర్వ స్నేహితులమని, అపూర్వ సోదరులమని తెలియజేస్తున్నాను.

మీరు గౌరవ శాసనసభ్యులందరి గౌరవ మర్యాదలు కాపాడుతూ, వారి హక్కులకు భంగం కలుగకుండా చూడాలని కోరుతున్నాను. మీరు దిగువ స్థాయి నుండి ఉన్నత స్థాయికి రావడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర శాసనసభలో స్పీకరు స్థానం చాలా పవిత్రమైనది. అటువంటి శాసనసభలో అత్యున్నత స్థానంలో ఆ భగవంతుని కృప వలన మీరు ఎన్నికైనందున మా అందరి తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అంతేకాకుండా మా అందరికి మీరు అందుబాటులో ఉంటూ, ఈ శాసనసభ్యుల హక్కులను కాల రాయకుండా మా యొక్క ధ్వనిని అందరికి వినిపించేలా మాకు అవకాశాలు కల్పించాలని భగవంతుణ్ణి కోరుతూ ఈ అవకాశం కల్పించిన మీ అందరికి పేరు పేరున హృదయపూర్వక ధన్యవాదాలు తేలియజేస్తున్నాను.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి :- అధ్యక్షా, తెలంగాణ రాష్ట్ర మూడవ శాసనసభకు మీరు స్పీకరుగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం చాలా సంతోషకరమైన విషయం. నిజం చెప్పాలంటే ఎంతో కష్టపడి పైకి వచ్చిన మీరు ఈసారి ప్రభుత్వం వచ్చాక పెద్ద పొజిషన్‌లో ఉంటారని భావించాము కానీ మీరు అంతకంటే పెద్ద స్థానంలో, గౌరవప్రదమైన అత్యున్నత స్థానంలో కూర్చోవడం చాలా సంతోషకరమైన విషయం. మా అందరి మధ్య చాలా దగ్గరి స్నేహితులుగా ఉన్న మీరు ఈ రోజు స్పీకరుగా అధ్యక్ష స్థానంలో కూర్చుంటే చాలా సంతోషంగా ఉంది.

గత శాసనసభలో నేను కూడా మూడున్నర సంవత్సరాలు ప్రతిపక్ష శాసన సభ్యునిగా పని చేశాను. అప్పుడు సభ్యుల సంఖ్య ప్రామాణికంగా తీసుకొని నిమిష నిమిషానికి, మాట మాటకు అడ్డంకులుండేవి అధ్యక్షా, కానీ నేను ఆవిధంగా ఇప్పుడు చేయమని చెప్పడం లేదు. సంఖ్యాపరంగా కాకుండా ప్రజా సమస్యల మీద ప్రతిపక్ష సభ్యులు మాట్లాడుతున్నప్పుడు తగిన సమయం ఇవ్వాలని కోరుతున్నాను. ప్రతిపక్షమైనా, అధికారపక్షమైనా తెలంగాణ రాష్ట్రప్రజలు ఎంతో కష్టపడి ఎన్నో ఆశలతో ఈ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నారు కాబట్టి ఈ ప్రజాస్వామ్యాన్ని కాపాడే విధంగా, ప్రశ్నించే గొంతుగా ప్రజల పక్షాన ప్రజా ప్రతినిధులుగా ఎన్నికై ఈ సభకు వచ్చిన

ప్రతి ఒక్కరు వారి సమస్యలుగాని, వారి నియోజకవర్గ ప్రజల సమస్యలు గానీ తెలంగాణ రాష్ట్ర ప్రజల సమస్యల గురించి మాట్లాడేందుకు మీరు అందరికి అవకాశం కల్పిస్తారని కోరుకుంటున్నాను. ఒకవిధంగా చెప్పాలంటే గతంలో జరిగిన చేదు అనుభవాలను నేను చెప్పదల్చుకోలేదు. మేము సభ్యులందరికీకూడా అధికారపార్టీ తరపున మాట ఇస్తున్నాం. మీరు ఎప్పుడు ఏం మాట్లాడినా స్పీకరు గారి ఆధ్వర్యంలో సభ సజావుగా సాగేందుకు మా అందరి సహకారం ఉంటుందని మీ అందరికీ తెలియజేస్తున్నాను. మీకు మరొకసారి శుభాకాంక్షలు తెలియజేస్తూ, మీరు దిగ్విజయంగా ఈ పదవిలో ఐందేడ్లపాటు రాష్ట్రశాసనసభలో రాష్ట్ర ప్రజల సమస్యల మీద అందరికి మాట్లాడే అవకాశం ఇస్తారని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఆది శ్రీనివాస్ :- అధ్యక్షా, ముందుగా ఈ రాష్ట్ర శాసనసభలో మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మూడవ తెలంగాణ శాసనసభకు స్పీకరుగా ఎన్నికైనందుకు మా వేములవాడ నియోజకవర్గ ప్రజల తరపున నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. సభా నాయకులు మన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారు మాట్లాడుతున్న సందర్భంలో మీ గురించి మీ కుటుంబ నేపథ్యం గురించి, మీరు ఎనిమిది మంది సోదరీమణుల మధ్య కుటుంబాన్ని సమన్వయ పరుస్తూ ఏవిధంగా ముందుకు సాగారో, అదేవిధంగా ఈ శాసనసభను ముందుకు నడిపిస్తారనే నమ్మకాన్ని ముఖ్యమంత్రిగారు వ్యక్తం చేయడం జరిగింది. గ్రామీణ వాతావరణంలో మీ కుటుంబాన్ని సమన్వయం చేయడంలో సఫలీకృతం అయ్యారు. అదేవిధంగా ఈ శాసనసభ సమన్వయంలో కూడా సక్సెస్ అవ్వాలని నేను కోరుకుంటున్నాను.

మీ చరిత్రలో మీరు ఎన్ఎస్‌యుఐ లీడరుగా, విద్యార్థి దశలోనే రాజకీయాలలో ఉన్నారు, ఎమ్‌పిపి, ఎమ్‌పీటిసిగా, జడ్‌పీటిసిగా స్థానికసంస్థలలో మీకు అపార అనుభవం ఉన్నది, మూడు సార్లు శాసనసభ్యులుగా కూడా ఎంపిక కావడం జరిగింది శాసనసభ్యులుగా అనుభవం ఉండి శాసనసభ విలువలు తెలిసి ఈ అవకాశం రావడాన్ని మేము అభినందిస్తున్నాము. ఈ మూడవ శాసనసభ స్పీకరుగా ఈ అవకాశాన్ని రాష్ట్రప్రజల అభివృద్ధి కోసం , ప్రభుత్వం తీసుకునే చర్చలు సఫలము అవ్వాలని కోరుతున్నాను. మొదటి సారి శాసనసభ్యులుగా ఎన్నికైనటువంటి శాసనసభ్యులు కూడా ఈ సభలో చాలా మంది ఉన్నారు. వారికి కూడా ఎక్కువ సమయం మాట్లాడే అవకాశం ఇవ్వాలని, ప్రజా సమస్యలు పరిష్కారమయ్యే దిశలో మీరు ఉంటూ కొత్తగా ఎంపికకాబడిన శాసనసభ్యులకు చక్కటి మార్గదర్శకులుగా ఉంటారని మా శాసనసభ్యుల తరపున కోరుతూ మరొక్క సారి మీకు ప్రత్యేకమైన అభినందనలు తెలియజేస్తున్నాను.

శ్రీ మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్ :- అధ్యక్షా, మొదటగా తెలంగాణ రాష్ట్ర మూడవ శాసనసభకు సభాపతిగా ఎన్నికైనందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మీరు ఎన్ఎస్‌యుఐ నాయకుడిగా, యువజన నాయకుడిగా కాంగ్రెస్ పార్టీలో అనేక బాధ్యతలు నిర్వహించి, ఎమ్‌పిపిగా, ఎమ్మెల్యేగా, మంత్రిగా బాధ్యతలు నిర్వహించి, ఈ రోజు సభాపతిగా ఎన్నిక కావడం చాలా సంతోషకరమైన విషయం. మీకు మాకు వ్యక్తిగతమైన ప్రత్యేక సంబంధం ఉంది. మీరు మంచి స్వభావం ఉన్న వ్యక్తి, స్నేహశీలి, మృదు స్వభావి. చిన్ననాటి నుంచి మీరు నాకు తెలుసు. నేను మొట్టమొదటగా స్పీకరు స్థానంలో మా దివంగత నాయకులు శ్రీపాదరావు గారిని అతి దగ్గర కుటుంబ సభ్యునిగా చూశాను.

11.50 ఉ. తరువాత ఈ రోజు అంత దగ్గర ఉన్న వ్యక్తి మీరు స్పీకర్ అవడం చాలా సంతోషంగా ఉంది. దానికంటే ముందు ముఖ్యంగా మనకు ఉన్న సంబంధం పార్టీనే కాకుండా దివంగత నాయకులు శ్రీ జి.వెంకట స్వామిగారితోపాటు మీరు మా పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో అనేక ప్రాంతాలలో వారితో కలిసి తిరుగుతూ మా అందరినీ సమన్వయపరుస్తూ మా నియోజకర్గంలో చాలా మంది సుపరిచితులు, చిన్ననాటి నుంచి కూడా చూస్తున్నాము. ఆ రోజు నుంచి మీరు చాలా సీనియర్, చిన్ననాటి నుంచి నాకు దగ్గరగా ఉండేవారు, తమ్ముడిగా రాజు అనే పిలిచే సంబంధం ఉంది. నిజంగా మొట్టమొదటిసారిగా శాసన సభ్యుడిగా అవకాశం వచ్చింది. ఈరోజు ప్రతిపక్ష పార్టీల వాళ్లు ఎవరైతే ఉన్నారో వారందరికీ కూడా మిమ్మల్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు శుభాభినందనలు తెలియజేసుకుంటూ, ధన్యవాదాలు తెలియజేసుకుంటూ కొత్తగా వచ్చిన సభ్యులకు, సభ్యులు శ్రీనివాస్ గారు చెప్పినట్లు వారి వారి ప్రాంతాల సమస్యలపై మాట్లాడేందుకు అవకాశం ఇస్తూ, అందరినీ సమన్వయపరుస్తూ గతంలో ఉన్న సభాపతులకు మించి మంచి పేరు తీసుకువచ్చి ఈ రాష్ట్రంలో ఒక గొప్ప స్పీకర్‌గా మీ పేరు నిరంతరం చిరస్థాయిగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మరొకసారి మీకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

శ్రీ దానం నాగేందర్:- ధన్యవాదాలు అధ్యక్షా! మొట్టమొదటగా తెలంగాణ ఏర్పడ్డ తరువాత మూడవ తెలంగాణ శాసన సభ స్పీకర్‌గా ఎన్నికైనందుకు, మిమ్మల్ని ప్రతిపాదించినటువంటి పార్టీలందరికీ ముందుగా ధన్యవాదాలు తెలియజేసుకుంటూ... అణగారిన కుటుంబంలో జన్మించిన మీరు ఒక రైతు కుటుంబం ద్వారా ఎంపిటిసిగా అంచెలంచెలుగా ఎదుగుతూ, ఎన్నో ఒడుదొడుకులను ఎదుర్కొని ఒకపక్కన కుటుంబ బాధ్యతను ఒక పక్కన ప్రజా సమస్యలను సమన్వయం చేసుకుంటూ ఈ రోజు మీరు ఒక దళిత కుటుంబంలో పుట్టి ఉన్నతమైనటువంటి, పవిత్రమైనటువంటి ఒక శాసన సభకు సభాపతిగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడడం నిజంగా అదృష్టంగా, సభా సభ్యుల యొక్క అదృష్టంగా నేను భావిస్తున్నాను.

అదే కాకుండా మనం మంత్రులుగా కలిసి పనిచేశాము, యువజన కాంగ్రెస్, NSUIలో కలిసి పని చేశాము. ఈ రోజు మాజీ ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుగారు ఎప్పుడైతే ఇక్కడినుండి స్పీకర్‌గా మీ పేరు ప్రతిపాదనకు వచ్చిందో యునానిమస్‌గా అందరూ సహకరించాలని మా తరపున, మా పార్టీ తరపున మా కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్‌గారు దానిని ప్రోత్సహించి మీకు సహకరించడం జరిగింది. ఇప్పుడే మీ సహచర మిత్రుడు యాదయ్యగారు చెప్పారు, మీరు అపూర్వ సోదరులని. మహాత్మా గాంధీగారు కూడా ఇటే చూస్తున్నారు కాబట్టి, మీరు ఎక్కువ ఇక్కడ చూసే ప్రయత్నం చేస్తే ప్రజాసమస్యల మీద మనం ఎక్కువ మాట్లాడే అవకాశం ఉంటుంది. ఎందుకంటే ఈ పవిత్రమైనటువంటి దేవాలయంలో ప్రజా సమస్యలపై ఎక్కువ సేపు మాట్లాడుకునే అవకాశం ఉంటుంది. లేనిపోని వాదనలకు పోయి ప్రజా సమస్యలు పక్కదోవ పట్టే విధంగా మనం ప్రవర్తించకుండా సహకరించాలని నేను కోరుతున్నాను. గతంలో భట్టి విక్రమార్కగారు ఇక్కడ ఉప సభాపతిగా పని చేశారు, దాని తరువాత తెలంగాణ వచ్చిన తర్వాత మీరు మూడవ తెలంగాణ శాసన సభకు సభాపతి కావడం దళిత వర్గాలకే గర్వకారణమని వారందరి తరుపున, మా నియోజకవర్గం ప్రజల తరుపున మీకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, మీరు చేపట్టిన ఈ బాధ్యతను సక్రమంగా నిర్వహించే విధంగా భగవంతుడు మీకు ఆశీర్వాదం ఇవ్వాలని కోరుతున్నాను. మీరు మొన్ననే మీ సతీమణిని కోల్పోయిన తరువాత మీకు ఇంకా బాధ్యతలు పెరిగాయి, కుటుంబ బాధ్యతలు పెరిగాయి. ఈ యొక్క పవిత్రమైన దేవాలయంలో ఉన్న బాధ్యతలు, కుటుంబ బాధ్యతలు మీ మీద ఉన్నాయి కాబట్టి ఈ రెండింటిని సమన్వయం చేసుకుంటూ, అందరికీ సరైనటువంటి అవకాశం ఇచ్చి ఈ

సభ గౌరవాన్ని కాపాడడానికి మా వంతు బాధ్యతగా మేము తప్పకుండా ఒక నిర్మాణాత్మమైన పాత్ర పోషిస్తామని ఈ సందర్భంగా తెలియజేసుకుంటూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు అదే విధంగా మరొకసారి మీకు శుభాకాంక్షలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎ.లక్ష్మణ్ కుమార్:- అధ్యక్షా, మూడవ శాసన సభ స్పీకర్‌గా ఎన్నికైనందుకు మీకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. దళిత వర్గానికి చెందిన మీరు ఎంపిటిసి నుంచి ఎంపిపిగా, మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై, ఈ రోజు ఉన్నతమైన పదవి అయిన తెలంగాణ మూడవ శాసన సభకు స్పీకర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. మొదటిసారి శాసన సభకు ఎన్నికైన మాకు, మా ప్రాంతానికి సంబంధించిన ధర్మపురి నియోజకవర్గానికి గానీ మా ప్రాంత ప్రజల పక్షాన శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ, మీరు మీ కుటుంబం మా తండ్రిగారికి అత్యంత ఆప్తులు. తెలంగాణ రాష్ట్రంలో ఆ రోజు దళితులు కానీ, బలహీన వర్గాలకు చెందిన వారు కానీ తెలంగాణ రాష్ట్రం పోరాటం విషయంలో ఆత్మహత్యలు చేసుకున్న సందర్భంలో, ఈ రోజు ఈ శాసన సభస్పీకర్‌గా అత్యంత ఉన్నతమైన అవకాశం మీకు ఇచ్చినందుకు ముఖ్యమంత్రిగారికి, వివిధ రాజకీయ పార్టీల శాసన సభ్యులందరికీ కూడా ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నాను. ధన్యవాదాలు.

డా.టి.రామ్మోహన్ రెడ్డి :- అధ్యక్షా, చాలా సంతోషంగా ఉంది. వికారాబాద్ జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తూ వికారాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఉన్న మిమ్మల్ని మూడవ శాసన సభకు స్పీకర్‌గా ఈ రోజు అన్ని పార్టీలు కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ.. అదే విధంగా మీతో కలిసి నేను పరిగి నియోజకవర్గం శాసన సభ్యుడిగా వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా మనం ఎన్నో పోరాటాలు చేశాం. టిఆర్ఎస్/బిఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా వికారాబాద్ జిల్లాలో మనం భాగస్వాములమై ఎన్నో ఉద్యమాలు చేశాము. జోనల్ వ్యవస... మన ప్రాంతాని జోగులాంబ జోన్‌లో కలిపితే దానికి వ్యతిరేకంగా, ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు రద్దు చేసినప్పుడు ఈ విధంగా ఎన్నో ఉద్యమాలలో మీతో కలిసి పని చేయడం ఎప్పటికీ మరిచిపోలేని సంఘటన. తప్పకుండా ఇంకా భవిష్యత్తులో మీకు ఇంకా మంచి పదవులు రావాలని కోరుకుంటున్నాను. అదే విధంగా నేనెప్పుడూ మరిచిపోలేని విషయం ఏమిటంటే .. మీ సతీమణి కరోనా సమయంలో ఇబ్బంది పడితే మనం చాలా సేవలందించాము. అలాంటి సందర్భంలో ఆమె చనిపోయినప్పుడు చాలా బాధలో ఉండి పిల్లలు చిన్న వాళ్లు, ఇంకా అప్పుడప్పుడే వాళ్లు ఎదుగుతున్న వాళ్లు, బాబు అయితే స్కూల్ చదువుతున్నాడు, పాప పెళ్లైంది, పెళ్లికి వదినమ్మ ఉన్నది, కానీ తరువాత కొన్ని రోజులకే చనిపోయింది. ఆ బాధ.. ఎప్పుడూ ఆలోచన చేసినా భగవంతుడు ఎప్పుడూ ఎవ్వరికీ కూడా అటువంటి బాధలు కలిగించవద్దని అనిపిస్తుంది. అట్లాంటి బాధలో ఉండి కూడా మీకు భగవంతుడు మనోధైర్యాన్ని ఇచ్చి ఈ స్థాయికి తీసుకువచ్చినందుకు చాలా సంతోషంగా ఉందన్న విషయాన్ని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి.మనోహర్ రెడ్డి:- అధ్యక్షా, చాలా సంతోషం. మా తాండూరు నియోజకవర్గంలో పుట్టి ఈరోజు అత్యున్నత స్థానమైన శాసనసభ అధ్యక్ష స్థానం మీరు పొందడం, తెలంగాణ మూడవ శాసన సభ అధ్యక్షులుగా అందరూ కూడా యునానిమస్‌గా మిమ్మల్ని ఎన్నుకున్నందుకు గౌరవ ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు. తాండూరు నియోజకవర్గం ప్రజల తరపున మీకు ధన్యవాదాలు తెలుపుకుంటూ.. మీరు ఎంపిటిసి, ఎంపిపి, ఎమ్మెల్యే, మంత్రిగా ఒకమంచి అత్యున్నతమైనటువంటి స్థానంలో ఉండి అందరి మన్ననలు పొందారు. ఈ స్థానంలో కూడా మీరు అందరి మన్ననలు పొందుతారని తెలియజేసుకుంటూ నాకు ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుతున్నాను.

12.00 మ. **శ్రీ కడియం శ్రీహరి:-** అధ్యక్షా, ముందుగా తెలంగాణ మూడవ శాసనసభకు అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు మీకు హృదయపూర్వకమైన అభినందనలు తెలియజేస్తున్నాను. మీ యొక్క బయోడేటా చూస్తే రాజకీయంగా అంచెలంచెలుగా ఏ రకంగా ఎదిగొచ్చారు, పేద, దళిత కుటుంబంలో పుట్టి అనేక సామాజికపరమైన, ఆర్థికపరమైన అవమానాలను, అవస్థలను, ఇబ్బందులను ఎదుర్కొని వాటన్నింటిని అధిగమించి సభాపతి స్థాయికి రావడమంటే కొత్తగా వచ్చే రాజకీయ నాయకులందరికీ మీరు ఒక ఆదర్శమని నేను ఈ సందర్భంగా భావిస్తున్నాను. గతంలో దళిత జాతికి చెందిన ప్రతిభా భారతి గారు కూడా సభాపతిగా పనిచేశారు. బాలయోగి గారు పార్లమెంటులో స్పీకర్‌గా పనిచేశారు. దళిత జాతికి అవకాశమొచ్చినప్పుడు వాళ్ల యొక్క సమర్థతను, పరిపాలనా దక్షతను ప్రూవ్ చేసుకుంటారనడానికి బాలయోగి గారు, ప్రతిభా భారతి గారు ఒక నిదర్శనమని చెప్పడానికి నాకెలాంటి సందేహం లేదు. ఆ స్థాయిలో మీరు కూడా ఈ శాసన సభాపతిగా సమర్థవంతంగా సభను నడిపి సభ్యులందరికీ సమాన అవకాశాలను కల్పిస్తూ ప్రజా సమస్యలపైన ఫలితాన్నిచ్చే చర్చలు జరిగే విధంగా తోడ్పడతారని నేను భావిస్తున్నాను. ఒక ఎం.పి.టి.సిగా, ఎం.పి.పిగా, మూడు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన అనుభవం ఉండడమే కాకుండా క్షేత్ర స్థాయిలో ఉన్న పరిస్థితులు కూడా మీకు తెలుసు. మీరు వెనుకబడిన ప్రాంతం నుంచి రావడమే కాకుండా సామాజికంగా వెనుకబడిన వర్గం నుంచి వచ్చారు. మీకంటే ఎక్కువ సమస్యలు తెలిసినవారు మరొకరు ఉంటారని నేనైతే అనుకోవడం లేదు. కాబట్టి ఆ వెనుకబడిన ప్రాంతాల ప్రజల సమస్యలు చర్చకు వచ్చినప్పుడు ప్రత్యేకమైన శ్రద్ధ పెట్టి తగిన సమయం కేటాయించి ఆ సమస్య పరిష్కారమయ్యే విధంగా మీరు సహకరించాలని నేను ప్రత్యేకంగా కోరుకుంటూ మరొకసారి మీకు హృదయపూర్వకమైన అభినందనలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యెన్నం శ్రీనివాస్‌రెడ్డి :- అధ్యక్షా, ముందుగా సభాపతిగా మీరు ఎన్నికైనందుకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నేను ఉద్యమ నేపథ్యం నుంచి రాజకీయాలలోకి వచ్చినవాడిని. ఆరోజు ఉద్యమకారుల్లో ఒక ప్రగాఢమైన వాంఛ ఉండేది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైతే దళిత వర్గాలకు చెందిన వారిని అత్యున్నత స్థానంలో ఉండాలని కోరుకున్న లక్షలాది మందిలో నేను కూడా ఒకడిని. ఈరోజు తెలంగాణ దశను, దిశను నిర్ధారించే ఈ శాసనసభకు మీరు అధిపతిగా ఆ స్థానంలో కూర్చున్నప్పుడు కచ్చితంగా మా మనసు గర్వంతో ఉప్పొంగిపోతున్నది. గతంలో వేరే రాజకీయ కారణాలతో ఆ ఆకాంక్ష నెరవేరకున్నా ఈరోజు మా సోనియాగాంధీ గారు, మా ముఖ్యమంత్రిగారు, మా కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీ నాయకులందరి చొరవతో ఆ అత్యున్నత స్థానాన్ని మీరు అధిరోహించినందుకు కచ్చితంగా తెలంగాణవాదులందరిలో ఒక రకమైన ఉద్వేగంతోబాటు ఒక రకమైన సంతృప్తి కూడా ఉన్నదని నేను తెలియజేస్తున్నాను. మీరు ఒక సామాన్య కుటుంబం నుంచి వచ్చారు, ఈతిబాధలు తెలుసు, ఉమ్మడి కుటుంబ బాధ్యతలు తెలుసు, కలహాల కాపురాలుంటాయి, ఆప్యాయత ఉంటుంది, ప్రేమ ఉంటుంది, సహనం ఉంటుంది కాబట్టి అదే మాదిరిగా ఈ శాసనసభలో గతంలోకంటే భిన్నంగా ప్రజాస్వామ్య స్ఫూర్తితో సభను నడపాలని పెద్దలందరు కోరుకుంటున్నారు. అదే ఆశతో తెలంగాణ నాలుగు కోట్ల ప్రజలు కూడా ఉన్నారు. ప్రతిపక్షాలకు సముచితమైన వాయిస్ కల్పించాలి, అధికార పక్షానికి వాయిస్ కల్పించాలి, ప్రజా సమస్యల పరిష్కారానికి ఈ శాసనసభ వేదిక కావాలని ప్రజలు చాలా గొప్ప ఆశయంతో ఈ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఒక మార్పు కోసం ఎన్నుకున్నారు. కాబట్టి ఆ నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజల ఆశను, ఆశయాలను సభాపతిగా మీరు తీరుస్తారనే గట్టి నమ్మకం నాకున్నందున మరొకసారి మీకు హృదయపూర్వకమైన ధన్యవాదాలు తెలియజేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ బీర్ల ఐలయ్య:- అధ్యక్షా, తెలంగాణ రాష్ట్ర మూడవ శాసనసభకు సభాపతిగా ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు అన్ని పార్టీల అధ్యక్షులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఒక బడుగు, బలహీన వర్గాలకు చెందిన మీరు క్రమశిక్షణకు మారుపేరుగా ఒక ఎన్ఎస్యుఐ యువ నాయకుడిగా, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పనిచేసిన మీరు ఈ సభకు మూడవ శాసన సభాపతిగా ఎంపిక కావడం చాలా గర్వకారణమే కాకుండా మా ఆలేరు నియోజకవర్గం ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, మీకు యాదగిరి లక్ష్మీ నరసింహస్వామి వారి ఆశీస్సులు మెండుగా ఉండాలని కోరుకుంటూ, ఈ సభను అయిదు సంవత్సరాలపాటు తల్లి సోనియాగాంధీగారు ప్రకటించిన ఆరు గ్యారంటీలను ఈ నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల గడప గడపకు చేరుస్తారనే నమ్మకంతో కాంగ్రెస్ పార్టీని గెలిపించిన ప్రజలకు కచ్చితంగా బాధ్యతగా పని చేస్తామని తెలియజేస్తున్నాను. అంతే కాకుండా కొత్తగా ఎన్నికైన మాలాంటి సభ్యులందరికి కూడా మా నియోజకవర్గ సమస్యలను చెప్పుకునే అవకాశం ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను. ఇంత ఉన్నతమైన స్థానాలకు ఎన్నికైన మీకు, సభాపతిగా మీకు అవకాశం కల్పించిన ప్రతిపక్షాలకు, అధికార పక్షానికి కూడా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మూడవ శాసనసభ అధ్యక్షునిగా ఉన్నతమైన స్థాయిలో మిమ్మల్ని ఉంచినందుకు యాదగిరి లక్ష్మీ నరసింహస్వామి వారి ఆశీస్సులు మెండుగా ఉండాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

డా. కవ్వంపల్లి సత్యనారాయణ:- అధ్యక్షా, మూడవ శాసనసభకు అధ్యక్షునిగా ఎన్నికైన శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారిని నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ఇది ప్రజాసమస్యల పరిష్కార వేదిక. ఈ సభలో ప్రజా సమస్యలపై అర్థవంతంగా చర్చ జరిగేటట్లు గత స్పీకర్లు ఎవరైతే ఉన్నారో వారు ఈ సభను చాలా బాగా నడిపించారు. వాళ్లందరిని మీరు ఒకసారి చూసి, ఇంతకుముందే సభ్యులు చెప్పిన విధంగా ప్రతిభా భారతిగారు, సురేష్‌రెడ్డి గారు కావచ్చు, అదే విధంగా కిరణ్‌కుమార్ రెడ్డిగారి లాంటి వాళ్లందరూ చాలా బాగా శాసనసభను నడిపించినటువంటి వ్యక్తులు. వీరే మన మార్గదర్శకంగా ఉన్నటువంటి వ్యక్తులు. మీరు ఒక దళిత కుటుంబం నుంచి వచ్చినవారు. దళితుల సమస్యలను చూసినవారు, ఇక్కడ దళిత సభ్యులు కూడా చాలామంది ఉన్నారు. వారికి కూడా చర్చలో భాగంగా అవకాశం కల్పించాలని, దళితుల పట్ల చర్చ జరిగేటప్పుడు ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా, అర్థవంతంగా ఉండే విధంగా చర్చ చేయాలని కోరుకుంటూ మనస్ఫూర్తిగా మిమ్మల్ని మరొక్కసారి అభినందిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డా.రేకులపల్లి భూపతిరెడ్డి :- అధ్యక్షా, ముందుగా మీకు నమస్కారాలు. మూడవ శాసనసభకు స్పీకర్‌గా యునానిమస్‌గా ఎన్నికైన మీకు ప్రత్యేకమైన అభినందనలు, ధన్యవాదాలు. మీరు ఒక అట్టడుగు వర్గం నుండి, గ్రామీణ ప్రాంతం నుండి, సామాన్య కుటుంబం నుండి వచ్చిన వారే కాకుండా ఎన్ఎస్యుఐ నుండి ఎంపిటిసి సభ్యుడిగా, ఎంపిపిగా, ఎమ్మెల్యేగా, మంత్రిగా పని చేసినఅనుభవం మీకు ఉన్నందున తప్పనిసరిగా ఈ శాసనసభను సక్రమంగా అన్ని విధాలుగా ముఖ్యంగా దళిత పీడితవర్గాలు, గిరిజనులకు, మైనారిటీలకు, బిసీ వర్గాలకు సంబంధించిన సమస్యల మీద సమర్థవంతమైన చర్చ మీ ద్వారా జరుగుతుందని భావిస్తున్నాను. ఎందుకంటే తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ప్రభుత్వం ఏర్పడింది. ప్రజల పక్షాన మా అందరికి మాట్లాడే అవకాశం మీరు ఇస్తారని, అదే విధంగా మీ ద్వారా ఈ సభ యొక్కహుందాతనం పెరుగుతుందని భావిస్తూ తప్పకుండా ఈ సభ ద్వారా ప్రజల సమస్యలను తీర్చడానికి మీ ద్వారా ప్రభుత్వం కూడా ప్రయత్నం చేస్తుందని ఈ సందర్భంగా

తెలియజేస్తూ, మీకు ప్రత్యేకమైన అభినందనలు, ధన్యవాదాలు.

శ్రీ మందుల సామేల్:- అధ్యక్షా, తెలంగాణ మూడవ శాసన సభాపతిగా ఎన్నికైన మీకు మా తుంగతుర్తి పోరు బిడ్డల పక్షాన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. దాదాపు 20 సంవత్సరాలుగా నాకు మీతో సాన్నిహిత్యమున్నందున మీరు సభాపతిగా ఉండి నేను ఎమ్మెల్యే స్థానంలో ఉన్నందుకు చాలా గర్వపడుతున్నాను. తెలంగాణ ఉద్యమకారుడిగా ప్రజల పక్షాన ఇరవై రెండు సంవత్సరాలు పోరాటంలో ఉన్నాను. వున రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ గడ్డం ప్రసాద్ గారిని శాసన సభాపతిగా నియమించడమంటేనే కాంగ్రెస్ పార్టీ సామాజికంగా ఆలోచించిన విధానమని అర్థమవుతున్నది. అందుకోనమే నేను కాంగ్రెస్ పార్టీకి నా హృదయపూర్వకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మీరు శాసన సభాపతిగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడానికి సహకరించిన అన్ని పార్టీల నాయకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. శాసన సభాపతిగా ఉన్న మీకు తెలంగాణ ప్రజల సమస్యలు తెలుసు, రైతుల సమస్యలు తెలుసు, అన్నీ తెలిసిన మీరు శాసన సభాపతిగా ఎన్నికైనందున ఆ స్థానానికి ఉన్నత విలువలను తీసుకొచ్చి సభను గౌరవంగా నడిపిస్తారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

12.10 మ. **శ్రీ వేముల వీరేశం**:- అధ్యక్షా, బలహీన వర్గాల నుండి వచ్చినటువంటి మీరు మూడవ శాసనసభకు సభా అధ్యక్షుడిగా ఎన్నిక కావడం నిజంగా సమాజం గర్వపడుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. కింది వర్గాల నుండి వచ్చిన వారు అంటేనే ఒక విధమైనటువంటి భావం ఉన్నటువంటి ఈ సమాజంలో, గౌరవ పెద్దలు కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు శ్రీమతి సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చినటువంటి తల్లిగా, తెలంగాణ ప్రజల ఆకాంక్షలు తెలిసినటువంటి వ్యక్తిగా ఆ స్థానంలో మిమ్మల్ని కూర్చోబెట్టడం ద్వారా, ఆ స్థానంలో మిమ్మల్ని నిలపడం ద్వారా తెలంగాణ సమాజంలో ఉండేటువంటి దళిత జాతికి ఒక గొప్ప గౌరవాన్ని ఇచ్చిందని నేను భావిస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారు మీ ఎంపిక పట్ల చొరవ చూపినందుకు వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

మీరు 1964లో జన్మించి అనేక కష్టాలు, బాధల నుండి ఎదిగినటువంటి వ్యక్తిగా, విద్యార్థి దశలో, రాష్ట్రవిభజన దశలో మీరు సమాజాన్ని పరిపరి విధాలుగా చూసినటువంటి వ్యక్తిగా, పెద్దలు వెంకటస్వామి గారితో మీకున్న సాన్నిహిత్యం, వారియొక్క అనుభవాన్ని మీరు చూసినటువంటి వ్యక్తిగా మీకు ఆ స్థానం ఇవ్వడమంటేనే సమాజానికి మేలు జరుగుతుంది అని అర్థం. ఈ శాసనసభలో ఆరోగ్యకరమైన చర్చ జరగాలన్నా, మంచి నిర్ణయాలు తీసుకోవాలన్నా మీలాంటి వ్యక్తి ఆ స్థానంలో ఉండటమే సముచితమని భావించి మీకు ఆ స్థానం ఇవ్వడం జరిగిందని భావిస్తున్నాను.

మీకు ఆ స్థానం ఇచ్చినందుకు, మీ ఎంపికను అన్ని పక్షాలు కూడా స్వాగతించినందుకు వారికి కూడా మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. పేదవాడి కష్టాలు తీర్చేటువంటి శాసనసభగా ఈ శాసనసభ మనుగడ కొనసాగుతుందని ప్రజలు భావిస్తున్నారు. కాబట్టి, పేదవారి సమస్యలని పరిష్కరించేటువంటి దిశగా మీరు ఆ బాధ్యతలు తీసుకొని పేదవాడి బతుకు గురించి, పేదవాడి మెతుకు గురించి, పేదవాడి జీవితం గురించి చర్చ జరిగేటువంటి విధంగా ఈ శాసనసభను మీరు నడపాలని, నడుపుతారని ప్రజల యొక్క ఆకాంక్ష. ప్రజల యొక్క మనోభావాలకు, ఆలోచనలకు అనుగుణంగా సభను నడుపుతారని ప్రజల్లో విశ్వాసం మెండుగా ఉన్నది. ఆ విధంగా నడిపేందుకు భగవంతుడు మీకు శక్తిని, ఆయుష్షును ఇవ్వాలని వినమ్రంగా కోరుకుంటూ మీకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ముగిస్తున్నాను.

డా. చిక్కుడు వంశీకృష్ణ :- అధ్యక్షా, తెలంగాణ రాష్ట్ర మూడవ శాసనసభకు సభాపతిగా ఎన్నికైనందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మీ ప్రస్థానం ఎంపిపిగా ప్రారంభమై, మీరు మొదటిసారి శాసన సభ్యుడిగా

ఎన్నికైనప్పుడు నేను కూడా ఈ శాసనసభలో 2004 నుండి 2009 వరకు శాసనసభ్యుడిగా ఉన్నాను. మీరు అన్ని విషయాలు తెలిసిన వ్యక్తిగా, అన్నింటికీ మించి ఒక పెద్ద కుటుంబాన్ని నడిపి, ఆ కుటుంబ బాధ్యతలు అనేటివి ఏ రకంగా ఉంటాయనేది తెలిసిన వ్యక్తిగా, అదేవిధంగా ఈ శాసనసభలో ప్రతి శాసనసభ్యుడి హక్కులను కాపాడే విధంగా, శాసనసభ ఔన్నత్యాన్ని పెంపొందిస్తూ శాసనసభ సభ్యుల హక్కులను కాపాడుతూ, మంచి చర్చ జరగాలని కోరుతున్నాను. అంటే, People's Government, ప్రజా ప్రభుత్వం ఏ రకంగా ఉంటుందో చాటిచెప్పే విధంగా మీ ఎన్నిక కాబడిందని నేను భావిస్తున్నాను. మీ ఎన్నికలో ప్రముఖ పాత్ర పోషించినటువంటి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు పెద్దలు శ్రీ రేవంత్ రెడ్డి గారికి, అదేవిధంగా మీ ఎన్నికకు సహకరించినటువంటి ప్రతిపక్ష శాసనసభ్యులందరికీ కూడా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మీరు రాబోయే తరాలకు ఆదర్శవంతమైన సభాపతిగా ఉండాలని, మీకు ఆయుష్షు, ఆరోగ్యం మెండుగా ఇవ్వాలని ఆ భగవంతుణ్ణి కోరుకుంటూ మరొకసారి మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ కె. శంకరయ్య :- ఒక వివాదరహితుడిగా, మృదు స్వభావిగా అందరు మెచ్చిన నాయకుడిగా, అందరి సహకారంతో సభాపతిగా ఎన్నుకోబడిన మీకు ఈరోజు షాద్‌నగర్ నియోజకవర్గం ప్రజల తరఫున ప్రత్యేమైన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. సభా మార్యాదలను ప్రజలు, మేధావులు గమనిస్తున్నారు, కవులు, కళాకారులు చూస్తున్నారు. కాబట్టి, ప్రతి ఒక్కరం హుందాతనంగా మెలగాలనే విషయాలన్ని మీకు తెలుసు. కాబట్టి, సభను సజావుగా నడిపిస్తారని నాకు పూర్తి విశ్వాసం, నమ్మకం ఉంది. మొట్టమొదటగా నాకు మాట్లాడేందుకు అవకాశం ఇచ్చినందుకు మీకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తూ ముగిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :- సభా నాయకులు, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు, గౌరవ ఉప ముఖ్యమంత్రి గారు, మంత్రివర్గ సభ్యులు, ప్రధాన ప్రతిపక్ష పార్టీ సభ్యులు మరియు ఇతర పార్టీల సభ్యులందరికీ .. నన్ను మూడవ శాసన సభకు సభాపతిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ముందుగా మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నాను. నాపై విశ్వాసం ఉంచి నన్ను ఈ పదవికి ఎంపిక చేసినందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి నాయొక్క కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

ప్రజాస్వామ్య దేవాలయంగా పరిగణించబడే ఈ శాసన సభలో ప్రజాస్వామ్య స్ఫూర్తి పెంపొందే విధంగా, ప్రజా సమస్యల పరిష్కార దిశగా, ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేరేలా చర్చలు జరుగుతాయని ఆశిస్తున్నాను.

ప్రస్తుతం ఈ సభలో అనేక మంది అనుభజ్ఞులైన సీనియర్ సభ్యులతోపాటు దాదాపుగా 57 మంది కొత్తగా ఎన్నికైన సభ్యులున్నారు. వారిలో ఉన్నత విద్యావంతులు, సామాజిక సమస్యల పట్ల అవగాహన కలిగిన వారు ఎంతో మంది ఉన్నారు. ప్రజలే కేంద్రంగా జరిగే చర్చలలో వారంతా చురుకుగా పాల్గొని రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి అవసరమైన సలహాలు, సూచనలు చేస్తారని ఆశిస్తున్నాను.

పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో సభాపతి స్థానం అత్యంత కీలకమైనదే కాదు, అత్యంత సంక్లిష్టమైనదని కూడా చెప్పవచ్చు. ఎప్పటికప్పుడు కాలమాన పరిస్థితులకు అనుగుణంగా, ప్రజలకు అవసరమైన చట్టాలను తయారు చేయడంలో సభ్యులను కార్యోన్ముఖులను చేసి, అటు సమాజానికి ఇటు సభకు సారధిగా వ్యవహరించవలసిన గురుతర బాధ్యత సభాపతిపై ఉంటుందనడంలో ఎటువంటి సందేహం లేదు.

సభాపతిగా ఎన్నికైన నేను పార్టీలకు అతీతంగా, నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ, సభ్యులందరికీ సభలో వారి వారి పార్టీల సంఖ్యా బలానికి అనుగుణంగా సమయం కేటాయించి,

అందరికీ ప్రజా సమస్యలపై మాట్లాడే అవకాశం కల్పించడానికి ప్రయత్నిస్తానని హామీ ఇస్తున్నాను. ఎక్కడైతే చట్ట సభలు ప్రజాస్వామ్య స్ఫూర్తితో ఫలప్రదమైన చర్చలు చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాయో, అట్టి సమాజాలు ఉజ్జ్వల భవిష్యత్తును కలిగి ఉంటాయని చరిత్ర చెబుతోంది. కాబట్టి మనమంతా కూడా తెలంగాణ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ఆ దిశలో పయనించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని భావిస్తున్నాను.

తెలంగాణ శాసన సభ దేశంలోని అన్ని చట్ట సభలకు ఒక రోల్ మోడల్‌గా ఉందనే విషయం మీకందరికీ తెలుసు. ఆ గౌరవం మరింత ఇనుమడించే విధంగా సభలో మన వ్యవహారశైలి ఉండాలని, ఆమేరకు గౌరవ సభ్యులంతా తమ వంతు తోడ్పాటును అందించాలని కోరుతున్నాను.

సభాపతిగా మీరు అప్పగించిన ఈ బాధ్యతను రాజ్యాంగబద్ధంగా నిర్వర్తించడానికి నా శాయశక్తులా కృషి చేస్తానని, నా కర్తవ్య నిర్వహణలో ఆమేరకు మీరంతా తప్పకుండా సహకరిస్తారని ఆశిస్తున్నాను.

ఫోర్త్ ఎస్టేట్‌గా పిలువబడే ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా సభా కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో ప్రధాన పాత్ర పోషిస్తోంది. కనుక సంబంధిత పత్రిక/ప్రింట్ మీడియా ప్రతినిధులందరూ సహకరిస్తారని ఆకాంక్షిస్తున్నాను.

సభాపతిగా నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతోపాటు నాకు శుభాభినందనలు తెలియజేస్తూ, నాగురించి మంచి మాటలు చెప్పిన మీకందరికీ మరొకసారి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

12.20 మ. Now, I request the Secretary to Legislature to once again call the names of the Members who have not taken the oath for taking the oath. The Secretary will read the names of such Members.

SECRETARY TO LEGISLATURE:- Sri Kalvakuntla Chandrashekar Rao..

The following Members have taken oath:

OATH OR AFFIRMATION OF THE ELECTED MEMBERS

Sl. No.	Name of the Member	Name of the Constituency	The language in which the Oath was taken (T-Telugu, E-English, U-Urdu,H-Hindi)
1.	Sri Kalvakuntla Chandrashekar Rao	Gajwel	(Absent)
2.	Sri Alleti Maheshwar Reddy	Nirmal	T
3.	Sri Bathula Laxma Reddy	Miryalaguda	(Absent)
4.	Sri Dhanpal Suryanarayana	Nizamabad (Urban)	T
5.	Sri Katipally Venkata Ramana Reddy	Kamareddy	T
6.	Sri Paidi Rakesh Reddy	Armur	T
7.	Dr.Palvai Harish Babu	Sirpur	T
8.	Sri Payal Shanker	Adilabad	T
9.	Sri Ram Rao Pawar	Mudhole	H
10.	Sri T.Raja Singh	Goshamahal	H

ANNOUNCEMENT BY THE SPEAKER

MR.SPEAKER :- I am to announce to the House that the Hon'ble Governor of Telangana will address the Joint Session comprising the Members of Telangana Legislative Assembly and Telangana Legislative Council at 11.30 A.M. on Friday, the 15th December, 2023 in the Assembly Hall. All the Members are requested to attend the same.

Now, the House stands adjourned to meet at 11.30 A.M. on Friday, the 15th December, 2023.

(The House then Adjourned at 12.32 P.M., to meet again at 11.30 A.M. on Friday, the 15th December, 2023)

*****

"Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at Assembly Press, Public Gardens, Hyderabad."